DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

Regd.No. H. 634 Andhra Janatha Hyderabad 6 పేజీలు 7 నయాపైసలు

ప్రతివారంనోట "బుల్ చంద్ అండ్ కంపనివిల్ క్యాలెస్"
ప్రశంశలే వినవస్తున్నాయి
ఎందువలననగా! ప్రతివారం, ప్రతిరోజు, ప్రతినిమిషం కూడా కొనుగోలు దార్లకి సరిక్రొత్త సరుకును అందించడం వల్లనే
చీరలు, సిల్కులు, వులెన్లు
నూలు బట్టలు మా ప్రత్యేకతలు
బుల్ చంద్ అండ్ కో
"సిల్కు ప్యాలెస్" ఆబిడ్ రోడ్
ఫోన్ :- 4233
(Khan & Sons)

ఆంధ్రజనత

20037

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

చిరకాలము అందము చెడకుండా
ఉండే రమ్యమైన దుస్తులు
వీనస్
డ్రెసెస్
బిల్డ్ రెడీ మేడ్ దుస్తులు
తయారు చేయువారు
Prop. T. బలపతిరావు & బ్రదర్స్
N.O. పార్క్ రోడ్ విజయవాడ. | బ్రాంచ్ 3407 రత్నపంతులు సికింద్రాబాద్.
గమనిక:- ఆర్డర్లపై బిలరింగ్ చేయబడును.

సంపుటి 4 హైదరాబాద్, ఆదివారం 15-2-1959 సంచిక 221

ఉత్పత్తిని పెంచటానికి రైతుకు ఇతోధికంగా రుణ సౌకర్యాలు

విస్తృత ప్రాతిపదికపై ప్రతిపక్షం నిర్మాణం

నగరంలో సోషలిస్టు నాయకుల సంప్రదింపులు

హైదరాబాద్, ఫిబ్రవరి 14

దక్షిణాదిన, ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్‌లో, విస్తృత ప్రాతిపదికపై ప్రజాస్వామిక ఉద్యమాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు, సోషలిస్టుపార్టీ నాయకులు నేడిక్కడ సంభాషణలు జరిపారు.

ఈ సంభాషణలలో శ్రీయుతులు పి. వి. జి. రాజు, మహాదేవ్ సింగ్, ఎన్. జి. గిరి, జి.సి. కొండయ్య, రాధాకృష్ణ, ఉమారెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న సంభాషణలు కనీస కార్యక్రమం గురించి ఒక ఒడంబడికకు దారితీయ వచ్చునని అన్ని వామపక్షాల సహకారంతో ఒక కొత్త ఉద్యమం ప్రారంభం కావచ్చునని పి.ఎస్.పి. ప్రతినిధి ఒకరు తెలియజేసారు. -ఎ.ఎన్.ఎస్.

అసెంబ్లీ పరిసరాలలో సమావేశాలు, ఊరేగింపులపై నిషేధం

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ఫిబ్రవరి 16 వ తేదీన అసెంబ్లీ బడ్జెటు సమావేశం ప్రారంభమైన వాటి నుంచి రాష్ట్ర శాసన సభా భవనాలకు అరమైలు దూరం వరకు ఉన్న ప్రాంతంలో ఐదుగురు, లేక అంతకు మించిన సంఖ్యలో సమావేశాలు జరపటంగాని, ఊరేగింపులు తీయటంగాని చేయరాదని నిషేధిస్తూ నగర పోలీసు కమిషనర్ నేడొక ప్రకటన చేశారు.

సమావేశాలు, ఊరేగింపులపై ఈ నిషేధాజ్ఞ శాంతి భద్రతలను కాపాడటానికిగాను జారీ చేయబడింది.

ఈ నిషేధాజ్ఞ ఫిబ్రవరి 21 వ తేదీ అర్ధ రాత్రి వరకు అమలులో ఉంటుంది.

ఢేబర్ గౌరవార్థం పత్రికా రచయితల తేనీటి విందు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ నేడు రాత్రి ప్రెయిన్‌లో జైపూర్ రాజకోట్ వెళ్ళారు.

సాయంత్రం ఆయన గౌరవార్థం పత్రికా రచయితలు తేనీటివిందు ఇచ్చారు.

వస్త్రాలకు ధరలు స్థిరపరిచి ఉంచిన ఒకే ఒక షాపు
విజై సేల్స్ ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్, బడిచౌడి అంతస్తు
సుల్తాన్ బజార్, ఫోన్: 5437; హైదరాబాద్.
(A A.)

గంజ్ ప్లాట్ల వేలం అమ్మకం

మహబూబ్‌నగర్‌లో క్రొత్త గ్రెయిన్ మార్కెట్ ప్లాట్లు 1959 ఫిబ్రవరి 21 వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం వేయబడును. ఈ ప్లాట్లు షాపులు, గిడ్డంగుల నిర్మాణానికి అనువైనవి. హోల్ సేల్ డీలర్లకు, కమిషన్ ఏజెంట్లకు ఇది సువర్ణావకాశం. ఇతర వివరాలకు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసు నుంచి పొందవచ్చును.

మహమ్మద్ ఇబ్రహీమ్ అలి అన్సారి
మహబూబ్‌నగర్ పురపాలక సంఘాధ్యక్షులు

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు. తూర్పుగోదావరిజిల్లా
ప్రశస్తమైనఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలిముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు
హైదరాబాద్ బ్రాంచ్: 712 సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్

కేంద్ర రెవెన్యూ మంత్రి శ్రీ గోపాలరెడ్డి సూచన

ప్రథమ అఖిల భారత సహకార భూమితనఖా బ్యాంకుల మహాసభ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 14

అధికోత్పత్తిని సాధించలేని పక్షంలో భూసంస్కరణలను అమలు పరచటం అర్థరహితమని కేంద్ర రెవెన్యూ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఉత్పత్తిని హెచ్చించటం వ్యవసాయ దారుడు తనకున్న భూమిలో పెట్టే పెట్టుబడి పై ఆధారపడి ఉంటుందని, ఈ పెట్టుబడులు సరసమైన వడ్డీకి అవసరమైనంత ధనం ఋణంగా లభించటం పై ఆధారపడి ఉంటాయని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

వ్యవసాయదారులకు ఈ ఋణ సౌకర్యం కల్పించటంలో సహకార భూమి తనఖా బ్యాంకులు ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నాయని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. అందుచేత భూ సంస్కరణల మూలంగా ఈ సంస్థలు దెబ్బతినకుండా కాపాడటం అవసరమే కాకుండా, ఇవి మరింత అభివృద్ధి చెందటానికి అవకాశం లభించేటట్టు చూడాలని ఆయన అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి నేడిక్కడ ప్రథమ అఖిల భారత సహకార భూమి తనఖా బ్యాంకుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో పై విధంగా అన్నారు,

ఈ నాడు దేశాన్ని ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన సమస్య పిల్లైనంత తక్కువ వ్యవధిలో ఆహారోత్పత్తులను పిల్లైనంత హెచ్చించటం ఎలాగనేది అని ఆయన అన్నారు. మన దేశంలో ఇంకా పాతకాలపు వ్యవసాయ పద్ధతులే అవలంబించబడుతున్నాయి. ప్రాజెక్టులపై పెద్ద పెద్ద మొత్తాలు ఖర్చుచేయబడుతున్నాయి. అయినా ఎకరానికి ఉత్పత్తి ప్రమాణం చాలా తక్కువ. తత్కారణంగా అత్యవసరమైన పరిశ్రమల అభివృద్ధికి ముందే కొరతగాఉన్న విదేశమారకద్రవ్యాన్ని కాస్తా ఆహారధాన్యాల దిగుమతికి వినియోగించు కోవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

ఆహారోత్పత్తుల విషయంలో దేశం స్వయం సమృద్ధి సాధించనిదే పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలను విజయవంతంగా అమలు పరచలేము, పారిశ్రామికాభివృద్ధి సాధించనిదే జాతీయ ఆదాయం పెంచటం అసాధ్యం. అందుకు పారిశ్రామికాభివృద్ధికి వ్యవసాయాభివృద్ధి పునాదిలాటిది. వచ్చే రెండు మూడేళ్ళ వ్యవసాయాభివృద్ధికి సర్వవిధాలా కృషిచేయవలసి ఉంటుంది అని ఆయన అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"బహుళార్థ సాధక ప్రాజెక్టుల ద్వారా లభ్యమవుతున్న సౌకర్యాలను ప్రజలు వినియోగించ లేకపోతున్నారు. దీనికి కారణం వారికి అవసరమైన రుణ సౌకర్యాలు లేవు. దీర్ఘకాల రుణ సౌకర్యం కొరత చాలా ఉంది. ఇది లభ్యం కానందున వ్యవసాయదారుడు నిరాశ చెందుతున్నాడు.

"భారత వ్యవసాయదారుడు అంత తెలివి తక్కువవాడు కాడు. ఛాదస్తుడు కూడా కాడు. ఉత్తమ వ్యవసాయ పద్ధతులు, ఎరువులు మొదలగునవి ఉపయోగించటంద్వారా ఉత్పత్తి పెంచవచ్చునని, హెచ్చు ఉత్పత్తి ద్వారా హెచ్చు లాభాలు పొందవచ్చునని ఆయనకు తెలుసు. కాని ఇప్పటికీ ఆయన స్థానిక షావుకారుపైన ఆధారపడి ఉన్నాడు. కాని ఆ షావుకారు సరసమైన వడ్డీకి రుణాలు ఇవ్వడు దీర్ఘకాల రుణాలు కూడా ఇవ్వడు. వ్యాపార బ్యాంకులు కూడా వారికి రుణాలు ఇవ్వవు. ఇట్టి పరిస్థితులలో భూమి తనఖా బ్యాంకులే శరణ్యం. అందుకు భూమి తనఖా బ్యాంకులు బాగా విస్తరించని పక్షంలో వ్యవసాయదారుడు చెప్పుకోదగ్గ అభివృద్ధి సాధించజాలడని నా విశ్వాసం.

"భూమి తనఖా బ్యాంకులు పట్టణాలలో ధనాన్ని ఆకర్షించి పల్లెటూరిలో పెట్టుబడి పెట్టేవిగా మాత్రమే ఉండరాదు రైతులవద్ద మిగులుగా ఉన్న ధనాన్ని కూడా ఆకర్షించటానికి ప్రయత్నించాలి. ఋణ విధానంలో ఈ బ్యాంకులు మరింత సాహసవంతము, అభ్యు

(మిగతా 6 వ పేజీలో)

ఇరాక్ సంఘటనలపట్ల కర్నల్ నాసర్ ఆందోళన

కైరో, ఫిబ్రవరి 14

ఇరాక్‌లో ఇటీవల జరిగిన సంఘటనలపట్ల ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కర్నల్ నాసర్ చాలా ఆందోళన చెంది ఉన్నట్టు నేడిక్కడ అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఇరాక్ ప్రధాని శ్రీ కాశిం పదవీచ్యుతుడైన మంత్రివర్గంలో చిలికలు వచ్చినవని, జాతీయ రక్షణ మంత్రి శ్రీ అబ్దుస్సలాం జామిల్ శ్రీ కాశింతో తీవ్రంగా ఘర్షణపడి రాజీనామా సమర్పించాడని వార్తా సంస్థ కొన్ని వార్తలు వచ్చినవి.

ఇంతేకాక, ఇరాక్ ఉత్తర, దక్షిణ సరిహద్దు ప్రాంతాలలో అల్లర్లు చెలరేగినవని ఈ పత్రికలు ప్రకటించినవి.

ఇరాక్ పరిస్థితి విషమించినట్లయితే, ఈ ప్రాంతం స్థితిశాంతిని కోల్పోవటం విదేశాలు సైన్యాలను పంపటానికి ఉపయోగపడటం జరగవచ్చునని కర్నల్ నాసర్ భయపడుతున్నారట.

సైప్రస్ భవితవ్యంపై త్రైపక్ష సమావేశం

మధ్యవర్తిత్వానికి ఆహ్వానం

లండన్, ఫిబ్రవరి 13

సైప్రస్ భవిష్యత్తు విషయమై చర్చించటానికిగాను వచ్చే మంగళ, బుధవారాలలో ఇక్కడ జరుగనున్న త్రైపక్ష సమావేశానికి హాజరు కావలసిందిగా గ్రీక్ సైప్రియట్ల నాయకుడు ఆర్చిబిషప్ మకారియోస్‌కు, టర్కిష్ సైప్రియట్ల నాయకుడు డాక్టర్ ఫాడిల్ కుచాక్‌కు ఆహ్వానాలు వెళ్ళినవి.

బ్రిటిష్, టర్కిష్, గ్రీక్ విదేశాంగ మంత్రులు మూడున్నర గంటల సేపు రహస్య సంభాషణలు జరిపిన అనంతరం పై విషయం అధికార రీత్యా వెల్లడించ బడినది.

ఈ త్రైపక్ష సమావేశంలో గ్రీక్, టర్కిష్ ప్రధానులు కూడా పాల్గొనగలరని అభిజ్ఞవర్గాల వారు భావిస్తున్నారు

రాష్ట్రపతి వియత్నాం పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

దక్షిణ వియత్నాంను సందర్శించవలసిందిగా దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ ఇమ్ అందజేసిన ఆహ్వానాన్ని భారతాధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అంగీకరించారు.

డాక్టర్ ప్రసాద్ మార్చి 19,20 తేదీల మధ్య వియత్నాంలో పర్యటిస్తారు. ఈసందర్భంలో ఆయన లావోస్, కంబోడియాలలో కూడా పర్యటిస్తారు.

సరిహద్దులో మళ్ళీ కాల్పులు

తూర్పు పాకిస్తాన్‌కు అస్సాం ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ

షిల్లాంగ్, ఫిబ్రవరి 14

భారతసరిహద్దు ప్రాంతాలపై పాకిస్తాన్ సాయుధ దళాలు తిరిగి కాల్పులు ప్రారంభించినందుకు అస్సాం ప్రభుత్వం నేడు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్ర ఆక్షేపణ తెలిపినది. ఇలా ఆక్షేపణ తెలపటం ఈ వారంలో ఇది నాల్గవసారి.

పాకిస్తాన్ దళాలలో ఇటువంటి దురాక్రమణచర్యలకు పూనుకొంటున్న బాధ్యతరహితులైన వారిని తగు రీతిగా శిక్షించాలని ఈ సందర్భంలో వ్రాసిన లేఖలో అస్సాం ప్రభుత్వం కోరినది.

ఇరాన్‌పై రష్యా ఆరోపణ

మాస్కో, ఫిబ్రవరి 13

ఇరాన్ ప్రభుత్వం రష్యాను వెన్నుపోటు పొడిచేటటువంటి చర్యలకు పాల్పడుతున్నదని, సమీప, దూర ప్రాచ్య ప్రదేశాలలో అమెరికా దురాక్రమణ విధానాలను తూ.చ.తప్పకుండా అనుసరిస్తున్నదని రష్యా నేడు ఆరోపించినది.

నిరాక్రమణ సంధి విషయమై ఉభయ దేశాలమధ్య జరిగిన సంప్రదింపులు విఫలమైన తర్వాత సోవియట్ అధికారసంస్థ లాన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో పై ఆరోపణ చేయబడినది.

పెద్ద ఓడ రేవుగా కాకినాడ అభివృద్ధి

అవకాశం ఉన్నదని శ్రీ మందుముల సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 14

విశాఖపట్నం రేవులో రద్దీ తగ్గించటానికిగాను కాకినాడను పెద్ద ఓడరేవుగా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నదని రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మందుముల నరసింగరావు గారు నేడిక్కడ సూచించారు.

ప్రస్తుతం కాకినాడ రేవులో ఏటా 5 లక్షల టన్నుల సరుకును ఎత్తుట, దించటం జరుగుతున్నదని శ్రీ నరసింగరావుగారు విలేఖరులకు తెలియజేసారు. పెద్ద రేవు హోదా పొందటానికి నిర్దేశించబడిన కనిష్ఠ ప్రమాణం 5 లక్షల టన్నులేనట.

కాకినాడ రేవు జల, భౌగోళిక సర్వే పూర్తి అయినదని, సరకు దిగేస్థలానికి, ఓడదారికి తగుమార్పులు, చేర్పులు చేయబడినవని మంత్రిగారు తెలియజేసారు. వీటికైన ఖర్చు 4.77 లక్షల రూపాయలు.

ఆంధ్ర ప్రదేశ్‌లో గల చిన్న రేవుల అభివృద్ధికిగాను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొత్తం 28.1 లక్షల రూపాయలు కేటాయించారని, ఇందులో అంచెల వారీగా కాకినాడ రేవును అభివృద్ధి చేయటానికి 18.65 లక్షల రూపాయల కేటాయించటం జరిగిందని శ్రీ నరసింగరావుగారు తెలియజేసారు.

వాణిజ్యం దృష్ట్యాచూస్తే, ఆంధ్ర ప్రదేశ్‌లోగల చిన్న రేవులు పడింటిలోను కాకినాడ, మచిలీపట్నం రేవులు అతిముఖ్యమైనవని శ్రీ నరసింగరావుగారు అన్నారు.

గత నవంబరులో సముద్రం పొంగటం మూలంగా మచిలీపట్నం రేవులో, రేవు నుంచి సముద్రానికివెళ్ళే కాలువకు గండి పడినదని, దీనివల్ల సరుకులు దించే స్థలానికి, స్టీమర్లకు లంగర్ వేసే స్థలానికి మధ్యగల దూరం మూడు మైళ్లు తగ్గిపోయిందని మంత్రిగారు అన్నారు. రేవును పరిశీలించి, తీర్మానాన్ని బలపరచటానికి గైకొనవలసిన చర్యలను సూచించటానికి నిపుణుడు ఒకతనిని పంపవలసిందిగా కేంద్రాన్ని కోరడమైనదని శ్రీ నరసింగరావుగారు అన్నారు.

మచిలీపట్నం రేవు అభివృద్ధికిగాను ద్వితీయ ప్రణాళికలో 5 లక్షల రూపాయలు కేటాయించారని మంత్రిగారు అన్నారు. రాయలసీమ, కృష్ణా జిల్లాలకు చెందిన ముడి ఇనుము అంతా ఈ రేవు ద్వారానే రవాణా చేయబడుతున్నది. ఈ రేవు సర్వే ఇటీవల పూర్తిచేయబడినదని, రేవులోని వివిధ భాగాల అభివృద్ధికి జరుగవలసిన పనులు మరింత మరుకుగా సాగగలవని మంత్రిగారు అన్నారు.

నెల్లూరు జిల్లాలోని కృష్ణాపట్నం రేవు అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో

(మిగతా 6 వ పేజీలో)

డల్లెస్‌కు కేన్సర్

చికిత్స పూర్తి అయ్యేవరకు సెలవు పొడిగిస్తారని ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 14

అమెరికా విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని, వ్యాధితీవ్రత ఇంకా నిర్ణయించ బడలేదని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు ప్రకటించారు.

ఐసెన్‌హోవర్ ఈ రోజున వాల్టర్ రీడ్ ఆస్పత్రిలోడల్లెస్‌నుచూచివచ్చారు. చికిత్సపూర్తి అయ్యేవరకు డల్లెస్ సెలవు తీసుకొంటూ ఉంటారని అధ్యక్షుడు అన్నారు.

ఈ చికిత్సకు ఎన్ని రోజులు పడతాయో తెలియటం లేదు. మొదట అనుకున్న ప్రకారం డల్లెస్ నెల రోజులలో తిరిగి పనిలో ప్రవేశించవలసింది. 1956 లో ఒకసారి డల్లెస్ కేన్సర్ వ్యాధికి ఆపరేషన్ చేయించుకొన్నారు.

డల్లెస్ మరి కొంతకాలం సెలవు తీసుకొంటారని అధ్యక్షుడు ప్రకటించటంతో ఆయన (డల్లెస్) పదవీవిరమణ చేయటం సంభవమని మళ్ళీ పుకార్లు బయల్దేరాయి,

వచ్చే మార్చి మధ్యలో జరగనున్న విదేశాంగ మంత్రుల సమావేశానికి డల్లెస్ వెళ్ళటం జరగదని అధికారులు భావిస్తున్నారు.

క్యూబా ప్రధానిగా ఫిడల్ కాస్ట్రో

సోమవారంనాడు పదవీ స్వీకారం

హవానా, ఫిబ్రవరి 14

క్యూబా విప్లవ నాయకుడు డాక్టర్ ఫిడల్ కాస్ట్రో సోమవారంనాడు కొత్త ప్రధాన మంత్రిగా పదవీ స్వీకారం చేస్తారు.

ఇంతవరకు ప్రధాన మంత్రిగా ఉన్న కార్డోనా, ఆయన సమామంత్రులు, రాజీనామా చేసినట్లు నిన్నటి రాత్రి ప్రకటించబడినది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రాముఖ్యం

ఆరవ అంతర్జాతీయ మహాసభ ప్రారంభ సమావేశంలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

జనాభా పెరుగుదలను పరిమితం చేయటమనేది భారత దేశం వెంటనే ఎదుర్కోవలసిన సమస్యఅని, అయితే కుటుంబ నియంత్రణకు సంబంధించిన ఏ పథకమైనా విజయవంతం కావాలంటే ఆర్థిక, సాంఘిక రంగాలలో తగినంత అభివృద్ధి సాధించటం అవసరమని ప్రధాని నెహ్రూ నేడు అన్నారు.

"కుటుంబ నియంత్రణను అమలు పరచాలనే కుతూహలంతో ఈ ఆర్థిక, సాంఘికాభ్యున్నతిని మనం నిర్లక్ష్యం చేసినట్టయితే మనం చాలా బలహీనమైన పునాదులపై భవన నిర్మాణానికి పూనుకున్నవారమవుతాము" అని ఆయన అన్నారు.

ఇక్కడ విజ్ఞాన భవన్‌లో ప్రధాని నెహ్రూ ఆరవ అంతర్జాతీయ కుటుంబ నియంత్రణ మహాసభకు ప్రారంభోత్సవం చేశారు. ఎనిమిది రోజులపాటు జరిగే ఈ మహాసభలో 23 దేశాలకు చెందిన 700 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ మహాసభ "కుటుంబ నియంత్రణ లక్ష్యాలు, పద్ధతులు" అనే విషయంపై పరిశీలన జరుపుతుంది.

కుటుంబ నియంత్రణను ప్రభుత్వ విధానంగా గుర్తించిన ఏకైక ప్రభుత్వం భారతప్రభుత్వమే అయినందుకు తాము గర్విస్తున్నామని ప్రధాని అన్నారు అంటే ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి "పరదా" పద్ధతి కాదని, దానిని అనుసరించటంలో గల కష్టాలు ప్రభుత్వానికి తెలుసునని ఆయన అన్నారు.

భారత దేశంలో ప్రత్యేకించి ప్రతి అభివృద్ధి ప్రణాళికకు జనాభా సమస్య ఒకఅడ్డంకిగా పరిణమిస్తున్నదని ప్రధాని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం తృతీయ ప్రణాళిక లక్ష్యాలను యాపాందిస్తున్నది. ఏడేళ్ళ తర్వాత మన దేశానికి అవసరమయ్యే ఆహారం, గుడ్డలు, గృహవసతి విద్యా, ఆరోగ్య తదితర సౌకర్యాలను అందచేయాలి. కాని ఈలోగా జనాభా పెరిగి పోయిందంటే పంచవర్ష ప్రణాళికలు అర్థరహితమై పోతాయి.

మనం దేశ అవసరాలను ఎన్నటికీ తీర్చజాలం. అందుచే ప్రణాళికా కార్యక్రమాలలో కుటుంబ నియంత్రణ కూడా చేర్చబడటం అవసరం అని ఆయన అన్నారు.

భారత దేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం చాలా మెల్లిగా అమలు పరచబడుతున్నదని ప్రధాని అన్నారు. ఆరంభంలో అభివృద్ధి మందకొడిగా జరగటం కొంత వరకు అనివార్యమే ఆడంబరం అధికంగా ఉండటం మంచిదికాదు. గట్టిపునాదులపై పని జరగాలి. ఈ విషయంలో మనదేశంలో కొంత గట్టిపనే జరిగిందని చెప్పాలి అని ఆయన అన్నారు.

గర్భనిరోధ సమస్యలలోని సాంకేతిక విషయాల గురించి తమకేమీ తెలియదు గనక, వాటిగురించి మాట్లాడే అర్హత తమకు లేదని అంటూ ప్రధాని నిపుణులు గర్భనిరోధాన్ని ఎంత సులభసాధ్యం చేసినప్పటికీ ప్రజల సాధారణ జీవన ప్రమాణాలు, విద్యాస్థాయి వృద్ధి చెందినదే కుటుంబ నియంత్రణ విజయవంతం కాదని అన్నారు. కుటుంబ నియంత్రణ ఉద్యమం వల్ల లాభం ఉందనినేనను, కాని అది నిజంగా బాగా విస్తరించి, విజయవంతం కావాలంటే అది ప్రజల ఆర్థిక, సాంఘికాభివృద్ధిలో కలిసి ముందుకు సాగవలసి ఉంటుంది అని ఆయన అన్నారు.

కుటుంబనియంత్రణ గురించి జరిగే ప్రచారాన్ని అర్థంచేసుకొని, ఆచరణలో పెట్టటం జరగాలంటే దేశం మొత్తం

(మిగతా 6 వ పేజీలో)

రష్యా అధ్యక్షుని భారత పర్యటన రద్దు

అనారోగ్య కారణాల వల్ల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

రష్యా అధ్యక్షుడు మార్షల్ వరోషిలోవ్ తమ భారత పర్యటనను అనారోగ్య కారణాలవల్ల రద్దు చేసుకొన్నారు. ఆయనకు బదులు సుప్రీం సోవియట్ సభ్యులు, మంత్రులు కల ప్రతినిధి వర్గం ఫిబ్రవరి ఆఖరున భారత దేశానికి వస్తుందట.

మాస్కోలో రష్యా ప్రభుత్వం ఈరోజు ఉదయం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయం తెలుపబడింది. ఆ ప్రకటన ఇలా ఉన్నది: "భారత రిపబ్లిక్ అధ్యక్షుని ఆహ్వానంపై యు.ఎస్.ఎస్.ఆర్. సుప్రీమ్ సోవియట్ ప్రెసీడియమ్ అధ్యక్షుడు శ్రీ కె. ఇ. వరోషిలోవ్ 1959 ఫిబ్రవరి ఆఖరున భారత దేశంలో సువ్యవస్థిత పర్యటన జరపటానికి నిర్ణయించబడింది. కాని శ్రీ వరోషిలోవ్ అనారోగ్యం కారణంగా భారత పర్యటన జరగటం అసాధ్యమైపోయింది.

"ఫిబ్రవరి 11 వ తేదీన భారతప్రభుత్వం మరో ఆహ్వానాన్ని పంపుతూ భారత దేశానికి ప్రభుత్వ అతిథులుగా ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని కోరినది.

సోవియట్ యూనియన్, భారత దేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలను గాఢతరం చేసే ఉద్దేశంతో సోవియట్ ప్రభుత్వం భారత ప్రభుత్వం ఆహ్వానాన్ని అంగీకరించినది.

"సోవియట్ ప్రతినిధివర్గం ఫిబ్రవరి ఆఖరున భారత దేశానికి ప్రయాణమై వెడుతుంది.



శ్రీ స్వాత్మారామ యోగీశ్వరులు
శ్రీ నరసింహాస్వామి యోగీశ్వర్
సిరినాగిరి, నిజామాబాద్, (ఆంధ్రప్రదేశ్).
నిజామాబాద్ జిల్లాలో ఉన్న సిరినాగిరిలో ఉత్సవాలు 1959 ఫిబ్రవరి 23 వ తేదీనుంచి మార్చి 2 వ తేదీ వరకు జరుగును. అందరూ ఈ ఉత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీర్వచనములను పొందగలరు.
(నవీపేట స్టేషన్‌నుంచి 4 మైళ్ళ దూరంలో సిరినాగిరి ఉన్నది)

విళంబినామ సంవత్సరం

ఆదివారం, ఫిబ్రవరి 15, 1959
మాఘ శుద్ధ సప్తమి
సప్తమి ఉ॥ 9-39
భరణి ఉ॥ 9-56
వర్జ్యం మ॥ 11-13 మొ॥ 12-59కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

ఆదివారం, ఫిబ్రవరి 15, 1959

బొంబాయి సమస్య

భాషాప్రయుక్తగా బొంబాయి విభజన, సంయుక్త మహారాష్ట్ర, మహా గుజరాత్ రాష్ట్రాల నిర్మాణం జరిగి తీరాలని రాష్ట్రపతి పార్లమెంటుపై జరిగిన చర్చ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మరాట్వాడా, విదర్భ, సౌరాష్ట్ర ప్రాంతాలను కొత్తగా బొంబాయిలో చేర్చి, దానిని ద్విభాషా రాష్ట్రం చేయటం ద్వారా బొంబాయి సమస్యను తాత్కాలికంగా మాత్రమే పరిష్కరించ గలిగారని ఇప్పుడు స్పష్టమైనది. గుజరాతీలు కాని, మహారాష్ట్రులు కాని ఈ ఏర్పాటును అంగీకరించలేదనటానికి అనేక నిదర్శనాలు ఉన్నవి. ఎన్నికలలో ఉభయ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ పక్షానికి వ్యతిరేకంగా ఓటు చేయటం ద్వారా ప్రస్తుత ద్విభాషా ప్రతిపత్తికి తమ తీవ్ర వ్యతిరేకతను అనేకసార్లు వ్యక్తం చేసారు. ఇంతేకాదు. ఈ వ్యతిరేకతను పురస్కరించుకొన్న, మహాగుజరాత్ జనతా పరిషత్తు లేవదీసిన ఉద్యమాలను ప్రజలు బలపరుస్తున్నారన్నది కూడా జగద్విదితమే. అందుచేత, బొంబాయి ప్రస్తుత స్వరూపంలో ద్విభాషా రాష్ట్రంగా, శాశ్వతంగా, ఉండగలదని ఆశించటం వట్టి భ్రమే కాగలదు. ఇంతేకాదు. బొంబాయిని విభజించి, రెండు ఏకభాషా రాష్ట్రాలుగా దానిని పునర్వ్యవస్థీకరించే వరకు, బొంబాయిలోనే గాక, మొత్తం దేశంలోనే అలజడి, అశాంతి అప్పుడప్పుడు చెలరేగుతూనే ఉంటుంది.

అయితే, బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగా పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించినది పార్లమెంటే. ఈ సమస్యకు ఇది శాశ్వత పరిష్కార మార్గం కాదనుకుంటే, దీనికి సంబంధించి కొత్త ప్రతిపాదనలు చేయటం విషయంలో పార్లమెంటే పూనుకోవలసి ఉన్నది. బొంబాయి సమస్య పట్ల ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అనేక సార్లు తన ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేసి ఉన్నారు. ప్రజాస్వామ్యంలో "ఇదే దీనికి తిరుగు లేదు" అని ఏ విషయంలోను చెప్పజాలరని, ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలను ప్రజలు ఎప్పుడైనా మార్చవచ్చునని, పార్లమెంట్ నిర్ణయాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పెక్కు సార్లు ప్రకటించారు. పార్లమెంట్‌లోని వివిధ వర్గాల నాయకులు మళ్ళీ పూనుకొని, బొంబాయి నగరం విషయమై పరస్పరాంగీకార యోగ్యమైన ఒక ప్రతిపాదనను రూపొందించినట్లయితే, మహారాష్ట్రులకు, గుజరాత్ ప్రజలకు కూడా అచిరకాలంలోనే స్వరాష్ట్రాలు సిద్ధించగలవని నిస్సందేహంగా చెప్పవచ్చును.

జంట నగరాలలోని నిరుపేద స్త్రీలకు జీవనాధారం

భారత సాంఘిక సేవా మండలి హైదరాబాద్ శాఖ కొత్త పథకం

సికిందరాబాద్, ఫిబ్రవరి 13

సికిందరాబాద్-హైదరాబాద్‌లలోని నిరుపేద వనితలకు జీవనాధారం కల్పించే నిమిత్తం ప్రారంభింప బడిన పథకం క్రింద ఉభయ నగరాలలోను ఉన్న నిరుద్యోగ మహిళల లెక్కలు ప్రస్తుతం తీసుకోబడుతున్నాయి.

విధవరాండ్రు, ఆర్థికంగా కష్టాలను భవిస్తున్న సంసారాలలోని స్త్రీలు, నిరక్షరాస్యులైన వనితలు పై పథకం క్రింద సహాయాన్ని పొందుతారు. "పుర్దా"లో ఉండే పేదరాండ్ర పరిస్థితి ఈ సందర్భంలో ప్రత్యేకంగా పరిశీలింప బడుతుంది.

శిక్షణకాలంలో మహిళలకు స్టయిఫెండ్సు ఇవ్వటానికి పై పథకంలో అవకాశం కల్పింప బడినది. చిన్న చిన్న పనులు కాంట్రాక్టుపద్ధతి మీద చేయించి, వారికి కొద్ది కొద్ది మొత్తాలను ముట్టచెప్పటానికి కూడా ఏర్పాట్లున్నాయి.

సికిందరాబాద్ సరోజినీ దేవి రోడ్‌లోని 92 నెంబర్ భవనంలో ఉన్న మహిళా ఉద్యోగ పథక కేంద్రంలో "జామ్"లు, ఊరగాయలు మొదలైనవి తయారు చేయించాలని కూడా ఆలోచింప బడుతున్నది.

పై పథకాన్ని సాంఘిక సేవకు సంబంధించిన భారతీయ మండలి హైదరాబాద్ శాఖ తయారు చేసింది. దక్కన్ సేవా సదనం, మహిళా కర్మాగారాలు పై పథకాన్ని సమర్థించినాయి. భారతీయ సాంఘిక సేవా మండలి ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు నవాబ్ మెహిదీనవాజ్‌జంగ్ బహదూర్ దానికి తగిన ప్రోత్సాహాన్నిచ్చారు.

శ్రీమతి రోడామిస్త్రీ అధ్యక్షురాలుగా ఉన్న ఒక సాంఘిక సేవా సంఘం పై పథకాన్ని నిర్వహించటానికి పూనుకున్నది.

పై సంఘం సభ్యులు, మరి కొందరు వలంటీర్లు ప్రస్తుతం ఉభయ నగరాలలోను ఉన్న నిరుద్యోగ వనితల లెక్కలు సేకరిస్తున్నారు.

ధరల నిర్ణయం అవసరం

ప్రభుత్వపరంగా ధాన్యం వ్యాపారం విజయవంతం కావటానికి శ్రీ లిమాయే సూచన

బొంబాయి, ఫిబ్రవరి 13

ధరల విషయంలో ఒక సమన్య విధానం లేనిదే ఆహార ధాన్యాల ప్రభుత్వ వ్యాపారం విజయవంతం కాజాలదని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మధు లిమాయే నేడు ఇక్కడ విలేఖరులగోష్ఠిలో అన్నారు.

ఆహార ధాన్యాలు, వస్త్రాలు, కిరోసిన్ నూనెవంటి అత్యవసర వస్తువులకు ధరలను నిర్ణయించాలని ఆయన, తాను పేర్కొన్న ధరల విధానాన్ని వివరించారు.

ఇటు ఉత్పత్తి దారుకు, అటుకొనుగోలు దారుకు గిట్టుబాటుగా ఉండేటట్టు ధరల నిర్ణయం జరగాలని ఆయన అన్నారు. యంత్రాల ద్వారా ఉత్పత్తి అయిన వస్తువులకు, వ్యవసాయ ఉత్పత్తులకు పెద్దతేడా ఉండరాదని కూడా ఆయన అన్నారు.

ఇటీవల పంజాబ్‌లో సోషలిస్టు సత్యాగ్రహం సందర్భంలో అరెస్టయిన తర్వాత విడుదల చేయబడిన శ్రీ లిమాయే ప్రభుత్వాన్ని విమర్శించారు అరెస్టుచేయటానికి పోలీసులు అనుసరిస్తున్న విధానాన్ని ఆయన విమర్శించారు. శాంతియుతంగా ప్రవర్తిస్తున్న ఖైదీలకు బేడీలు వేయటాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. ప్రజా వసరాలు తీర్చబడాలని కోరుతూ 1960 వ సంవత్సరం చివరి భాగంలో సోషలిస్టుపార్టీ పెద్ద ఉద్యమాన్ని లేవదీయగలదనీ, ఇందుకు సన్నాహాలు ప్రారంభమౌతున్నాయనీ ఆయన వెల్లడించారు.

తోటకూరపాలెం పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 13

విశాఖపట్టణం జిల్లా చోడవరం తాలూకాలోని తోటకూరపాలెం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ లాలం పరదేశి నాయుడు గారిని పదవి నుంచి తొలగిస్తూ స్థానిక పరిపాలన శాఖ స్పెషల్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి 31నుంచి ఈ ఉత్తర్వు అమలులోకి వచ్చినట్టు న్యాయపరిశీలన బడ్డారు.

ఈ నెల 8వ తేదీన నగరంలో పబ్లిక్ గార్డెన్స్‌లో బాలబాలికల పోత్సవాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభించారు



ఇటీవల హైదరాబాద్ వచ్చిన అమెరికా రాయబారి శ్రీ బంకర్‌తో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇష్టాగోష్ఠి సంభాషణలు

రష్యన్ మహాకవి పుష్కిన్

ప్రపంచ మహా కవులలో ఒకడైన అలెగ్జాండర్ పుష్కిన్ రష్యన్ ప్రజలకు గర్వ కారకుడూ, యశోదాత. అయితే, ఆయన కేవలం రష్యాకు మాత్రమే చెందిన వాడు కాడు "ఆయన తన కాలపు రష్యన్ మహా కవి మాత్రమే కాక సకల జాతులకూ, అన్ని కాలాలకూ చెందిన మహా కవి. ఒక యూరోపియన్ మహా మేధావి. ఆయన ప్రపంచానికే గర్వ కారకుడు" అని విఖ్యాత రష్యన్ విమర్శకుడు బేలిన్‌స్కి వ్రాశారు.

అలెగ్జాండర్ పుష్కిన్ మాస్కోలో 1799 జూన్ 6 వ తేదీన జన్మించారు.

రచన
వి. పుటిన్‌త్సేవ్

ఆయన తండ్రి శ్రీమంతుడు, ఆయనకు సాహిత్యం పట్ల ముఖ్యంగా రష్యన్ జానపద సాహిత్యం పట్ల మక్కువ ఉండేది.

జారిజంపై తిరుగుబాటు

రష్యా నెపోలియన్‌తో జయప్రదంగా యుద్ధం సాగించిన రోజుల్లో పుష్కిన్ తన సాహిత్య జీవనం ప్రారంభించారు. అది దేశభక్తియుత యుద్ధం. ఆ సమయంలో ప్రజాచైతన్యాన్ని మేల్కొలపడానికి ఆయన కృషిచేశారు. రష్యన్ శ్రీమంతులలో అభ్యుదయ కాముకులు రాజకీయ నిరంకుశ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. పరిక వర్గంలో ప్రతిభశీలురైన యువజనుల స్వాతంత్ర్య భావాలను పుష్కిన్ మనస్ఫూర్తిగా బలపరిచారు. శ్రీమంతుల బిడ్డలకు ప్రత్యేకింపబడిన సెంట్ పీటర్స్‌బర్గు విద్యాలయంలో 1911 నుండి 1817 వరకు విద్యాభ్యాసంచేసి పట్టభద్రుడైనప్పిమ్మట పుష్కిన్, భావి డిశంబరిస్టు పుష్కిన్‌ను నాయకులు కొందరితో స్నేహం చేశారు. (అర్థజారి తత్వానికి, నిరంకుశత్వంపైన పోరాటం తుంది. పంచాయతీలో సహకార్యాలు కలిగించ లేదనీ, ఉపాధ్యక్షుని ఎన్నిక జరిగించ లేదనీ ఆరోపణలు చేయబడినవి.

గుంటూరు జిల్లాలోని పెద్దపాలెం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి. రాజారాజు కూడా పదవి నుంచి తొలగింపబడ్డారు.

సాగించిన విప్లవ భావాలుగల కులీనుల ఉద్యమంలో సభ్యులకు డిశంబరిస్టులని పేరు. ఈ వుద్యమం 1825 డిశంబరులో జారిజంపై సాయుధ తిరుగుబాటుగా మారింది) ఆరోజుల్లో ఒకరహస్యఅభ్యుదయ సంఘంతో సన్నిహిత సంబంధమున్న ఒక సాహితీ కూటమిలో చేరారాయన. "రుస్లన్ అండ్ లుడ్మిలా" అనే ఆయన పద్యం ప్రచురించబడిన తర్వాత ఆయన కీర్తి త్వరితగతిని వ్యాపించింది.

నిరంకుశం, పీడన, దౌర్జన్యాలపై పోరాటానికి పిలుపునిస్తూ ఆయన "స్వాతంత్ర్యగీతం" "గ్రామం" అనే పద్యాలు వ్రాశారు వీటి మూలంగా జారిస్టు ప్రభుత్వం ఆయనకు వ్యతిరేకమైంది. పై పిరియా ప్రవాసశిక్ష పడవలసిందే కాని కొందరు పలుకుబడిగల మిత్రుల జోక్యంవల్ల స్వల్పశిక్ష మాత్రమే విధించబడింది. 1820 లో పుష్కిన్ దక్షిణ రష్యాకు పంపివేయబడ్డాడు.

ప్రవాసం

1820 – 1824 లో ఈ ప్రవాస శిక్ష మూలంగా కాక సస్నోక్రిమియా కిషినెవ్, ఒడెస్సాలలో నివసిస్తూ పుష్కిన్ రష్యన్ ప్రజల జీవిత పరిస్థితులను శ్రద్ధగా పరిశీలించారు. అక్కడ కూడా డిశంబరిస్టుల రహస్య సంఘంతో ఆయనకు సంబంధముండేది. ఈ దశలో పుష్కిన్ రచించిన రచనలన్నీ డిశంబరిస్టుల ఆశయాల పట్ల ఆయనకు గల గౌరవ భావాన్ని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాయి.

దక్షిణ ప్రాంతంలో వుండగా పుష్కిన్ అధ్యయనగీతాలతోచాటుగా "కాకసస్ ఖైదీ", "బాదిసోటు బోరులు" "బక్సీసరాయ్ "నీటి ఊట"ల వంటి పెద్ద రొమాంటిక్ గీతాలనుకూడా రచించారు. ఇదేదశలో "జిప్సీలు" అనే పెద్దపద్యమూ, ప్రసిద్ధ "యూజినీ ఒనిగిన్" అనేగీతమూ రచించడం మొదలు పెట్టారు యీగీతం పూర్తిచేయడానికి ఎనిమిదేళ్ళు పట్టింది. ఈకవి కీర్తివ్యాపించడమూ, ఆయన విప్లవభావాలూ చూసి ఒకటవ అలెగ్జాండర్ ఆదోళన పడ్డాడు. 1824 లో జార్, పుష్కిన్ మిఖైలోవ్‌స్కియి గ్రామంలో తన తండ్రిగారి ఎస్టేటులోనే నివసించాలనీ, దాని వదలివెళ్ళరాదనీ ఆజ్ఞాపించాడు. ఈ శిక్ష పుష్కిన్‌కు చాల కఠినమైంది, మిత్రులకు దూరమై ఒంటరి జీవితం గడపవలసి వచ్చింది. అయినా యీ దశలో ఆయన సామాన్య ప్రజలతో సంబంధాలు పెట్టుకుని, వారి జీవితాన్ని పరిశీలిస్తూ జానపద గేయాలను సేకరించారు. వీటిని కొన్నిటినితరువాత తన రచనలలో వాడేరు.

వాస్తవికతా రీతి ననుసరించిన కవి

మిఖైలోవ్‌స్కోయా గ్రామంలో గడపిన కాలం యీ కవిని వాస్తవిక పథకంలోకి తెచ్చింది. తాను వాస్తవికతకు చెందిన కవి" నయానని ఆయనే చెప్పుకున్నాడు.

ఆయన అంతకుముందు వ్రాసిన పద్యాలలోని భావ కవితారీతుల స్థానాల్లో రష్యన్ జీవిత చిత్రణ, వాస్తవికత వచ్చాయి. ఈ సమయంలో ఆయన రచించిన "జిప్సీలు" యీ మార్పుకు చక్కటి దృష్టాంతం. నాయకుడ్ని సమాజంనుండి వేరుచేసి ఒక వ్యక్తిగా భావ కవితారీతిలో ఆరాధించే ధోరణి యీ పద్యంలో కానరాదు. ఈ దశలోనే ఆయన "బోరిస్ గుడనోవ్"అనే గొప్ప విషాదాంత నాటకాన్ని కూడా రచించారు, యిది రష్యన్ చారిత్రిక నాటక సాహిత్య పరిణామంలో ఒక మైలురాయి. చరిత్రను రూపొందించడంలో ప్రజలు నిర్వహించే పాత్రను ఆయనీ నాటకంలో స్పష్టంగా చిత్రించారు.

ఆయానీ గ్రామంలో ఉన్నప్పుడే, సెంట్ పీటర్స్‌బర్గులో డిశంబరిస్టు తిరుగుబాటు జరగగా కొత్త జార్ చక్రవర్తి 1వ నికోలస్ తిరుగుబాటు దార్లను క్రూరంగా శిక్షించిన వార్త పుష్కిన్ విన్నారు. ఇది ఆయనకెంతో కలవరపరచింది. "ఉరి తీయబడిన వారెలాగా చనిపోయారు, కాని 120మంది మిత్రులకు, సోదరులకూ, కామ్రేడ్‌కు కఠినమైన జైలు శిక్ష విధింపబడడం నిజంగా భయంకరం" అని వ్రాశారాయన. ఆ తరువాత అభివృద్ధి నిరోధకులు పూర్తి పెత్తనం చెలాయించారు. అయినా పుష్కిన్ చలించలేదు. "సైబీరియా" "పరియస్" "అక్టోబరు 19" అనే తన పద్యాలలో ఆయన తిరుగుబాటుదారుల చర్యలను నిర్భయంగాకీర్తించి, వారితో తనకుగల ఆదేశ్యసంబంధాన్ని గూర్చి చెప్పి, వారి మహాదాశయఅంతిమ విజయంపట్ల ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించారు. ఆయనిలా వ్రాశారు.

"పటపటమని తెగుతాయిక
పారతంత్ర్య బంధన్ములు,
తృటిలో పల కూలుతాయి
కారాగృహ కుడ్యమ్ములు;
అడుగనుగున చేరుతెత్తి
స్వాగతమిడు స్వాతంత్ర్యము,

(మిగతా 5వ పేజీలో)

రాజధాని వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవ 13

జాతీయ విద్యార్థి సంఘం ఉస్మానియా విశ్వవిద్యాలయశాఖకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

పూర్వ దేశ వైభవాన్ని తిరిగి సాధించటానికి విద్యార్థులు కృషి జరపాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో పేర్కొనారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల క్రమశిక్షణను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రారంభోత్సవ సభకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

○ ○ ○

హైదరాబాద్, ఫిబ్రవరి 13

అబ్రహాం లింకన్ 150 వ జయంతి సందర్భంగా నిన్న పంజగుట్టలోని జీవన్ హాల్‌లో బేగం మెహిదీ నవాజ్ జంగ్ అధ్యక్షతన ఒక సభ జరిగినదనది. లింకన్ జీవితం ఆదర్శంగా యువకులు తమ జీవితాలను తీర్చి దిద్దుకోవాలని ఆమె ఉద్బోధించారు.

ప్రొఫెసర్ ఆగాహసన్ మీర్జా, శ్రీ కస్తూరి శివప్రసాద్, శ్రీ ఎల్లప్పశాస్త్రి, శ్రీ మిల్లర్ (అమెరికన్ లైబ్రరీ అధికారి) గార్లు ప్రసంగించారు లింకన్ జీవితం పై వ్యాసం రచించిన కుమారి కమలకు బహుమతి ఇవ్వబడినది.

లింకన్ సొసైటీ కార్యదర్శి శ్రీ మనోహర్ ప్రసాద్ మధుర్ కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

○ ○ ○

హైదరాబాద్, ఫిబ్రవరి 18

1959–60 సంవత్సరపు మునిసిపల్ బడ్జెట్‌పై నగర కార్పొరేషన్ అసంపూర్ణ చర్చ జరిపినది. మళ్ళీ 18 వ తేదీన చర్చ ప్రారంభమౌతుంది. బడ్జెట్ అంచనాలప్రకారం ఖర్చు 1,19,71,198 రూపాయలు, ఆదాయం 1,19,78,844 రూపాయలు.

కార్పొరేషన్ సమావేశానికి మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఇక్బాల్ అహమ్మద్ జవాయ్ అజామొద్దీన్, బి వీరాస్వామి, లక్ష్మీనారాయణ్, జగజీవన్ ప్రసాద్, దేవరాజ్, నజీరుద్దీన్ అహ్మద్, సర్దార్ అలీఖాన్ హాజన్‌చందావేది, శ్రీమతి సుజాతా దేవిగార్లు సమావేశంలో ప్రసంగించారు.

○ ○ ○

హైదరాబాద్, ఫిబ్రవరి 13

బాలప్రపంచం నిర్వహిస్తున్న శిశు సంక్షేమ శిక్షణ తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులు పెట్టుకునే గడువు ఈ నెల 18 న తేదీ వరకు పొడిగించ బడినది. శిక్షణ కాలం మూడు నెలలు. దరఖాస్తులు సైఎమ్. సి. ఏ, (నారాయణగూడా)లో లభ్యమౌతాయి.

○ ○ ○

హైదరాబాద్, ఫిబ్రవరి 18

వాణిజ్య పరిశ్రమల శాఖలో పట్టు పరిశ్రమకు అధికారి శ్రీ అఫ్తాబ్ అహ్మద్ పైజి "సస్పెండ్" చేయబడ్డారు. ఆయనపై చేయబడిన ఆరోపణలు విచారించబడుతున్నాయి.

రష్యాలో ఈ సంవత్సరం 8 కోట్ల పుస్తకాల ప్రచురణ

మాస్కో, ఫిబ్రవరి 13

సోవియట్ దేశంలో కంతటికీ పెద్ద ప్రచురణాలయమైన ప్రభుత్వ నవలా పద్య సాహిత్య ప్రచురణాలయం యీ సంవత్సరం 8 కోట్ల ప్రతులలో 600 పుస్తకాలు, పత్రికలు ప్రచురిస్తుంది.

ప్రాచీన రష్యన్ మహారచయితల రచనా సంకలనాలు ఎక్కువ్ప్రతులలో వెలువడతాయి. మొత్తం గ్రంథాలలో సగభాగం సమకాలిక సోవియట్ రచయితల గ్రంథాలేవుంటాయి. హైవే రచనల 10 సంపుటాల ప్రచురణ, అనటోలీ ఫ్రాంస్ రచనల 8 సంపుటాల ప్రచురణ పూర్తి అవుతుంది. అమెరికన్ రచయిత మార్క్‌ట్వయిన్ రచనల 12 సంపుటాలలోనూ తొలిమూడు సంపుటాలు యీ ఏడాది వెలువడుతాయి.

విదేశ రచయితలైన బూయీ, ఆరగాన్, థామస్‌మాన్, మార్టిన్ అండర్‌సన్ నెక్సో, లియోన్ ఫ్యూచెట్ వాంగర్, ఎర్నెస్టు హేమింగ్‌వే, పాబ్లో నూతుంగ్, థియొడోర్ డ్రీసెన్ రచనలు కూడా చాల ప్రతులలో వెలువడుతాయి. (టాస్)

○ ○ ○

'అణుశక్తి' విజ్ఞాన సర్వస్వం

ప్రముఖసోవియట్ శాస్త్రజ్ఞుల ఇంజినీర్ల సంకలితమైన "అణుశక్తి" విజ్ఞానసర్వస్వం అనేగ్రంథం యిక్కడ వెలువడింది.

ప్రజాసామాన్యం చదువుకునేందుకు వుద్దేశించబడిన యీవిజ్ఞాన సర్వస్వంలో, ముడిపదార్థ సంపదలను సర్వేచేయడం నుండి అణుశక్తి వినియోగించబడుతున్న వివిధ రంగాలవరకూ న్యూక్లియార్ ఇంజనీరింగుకు సంబంధించిన అనేక విషయాలగురించే దాదాపు 2500 వ్యాసాలున్నాయి.

అణుశక్తిని వినియోగించేటప్పుడు వుత్పన్నమయ్యే అనేక శారీరక, వైద్య సమస్యల గురించికూడా చాలరచన లిందుకో వున్నాయి. (టాస్)

ఒక లక్ష రూపాయలను గెలవడానికి 183 అవకాశాలు

పోలీటెక్నిక్ రాఫిల్ యొక్క రూపాయి విలువగల టిక్కెట్లను కొన్నిటిని కొనండి

టిక్కెట్లు అమ్మేవారికి, తగినంత కమీషను గాక, రు 15,000 మొత్తం విలువగల బహుమతులుకూడా ఇవ్వబడును.

స్థానిక ఏజంట్ల వద్దగాని, దిగువ చిరునామాలోగాని టిక్కెట్లు దొరుకును:–

ది రాఫిల్ కమిటీ ఆఫీస్

స్టోన్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్–4.

టిక్కెట్ పుస్తకాలను ఏజంట్లు కమిటీ కార్యాలయం నుంచి గాని, దిగువ చోట్లనుండి గాని తీసుకొనవచ్చును.

ముఖ్య కేంద్రాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ శాఖలు, చిత్తూరులోనున్న కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ కార్యాలయం.

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహు శ్రేష్ఠమైన

ఉక్కు ఫర్నిచరు

ఆల్విన్

కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన

టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన

ధరలకు దొరుకును

పూర్తి వివరాలకు:

హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్

లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16.

ముద్రణ * ప్యాకింగ్

లేఖనము ర్యాపింగ్‌లకు

సిర్పూరు

కాగితమును

ఉపయోగించండి

ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డ్‌లతో సహా అన్ని రకములైన

కాగితములను తయారు చేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్సు

లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

మహాత్మా గాంధీ: అబ్రహాంలింకన్

ఎల్సువర్త్ బంకర్

(ఇండియాలో అమెరికా రాయబారి)

"ఆయన కన్నుమూయగ పుగడమైనాడు" అబ్రహాం లింకన్ వంతకుని చేతఅనువులు జారినీకొన్ని దశాబ్దాల అనంతరం ఆయన మంత్రివర్గ సభ్యులలో ఒకరు అన్న ఈ మాట కలకాలం సత్యంగా రుజువైంది. లింకన్ శీలం, వ్యక్తిత్వం, అడకువ,సహనం, భావనా శక్తి ప్రజాస్వామ్యానికి ఆయన చెప్పిన భాష్యం—ఇవన్నీ విశ్వజనిన మైనవి. అందుకే ఆయన యుగపురుషులలో ఒకరైనాడు,

ప్రధాన మంత్రి నెహ్రూ రెండేళ్ళ క్రిందట అమెరికాలో మాట్లాడుతూ పసంచంలో లింకన్ ప్రభావం గురించి చెప్పారు. తన మేజాబల్ల మీద లింకన్ హస్తపు ఇత్తడి ప్రతిమ ఒకటి పెట్టుకొన్నారు. కొన్నేళ్ళ క్రిందట అమెరికన్ ప్రొఫెసర్ ఒకరు అది బహూకరించారు. దాని గురించి శ్రీ నెహ్రూ ఇట్లా వర్ణించారు:

"ఆ హస్తం ఎంతఅందమైనదో అంత బలమైనది. ఎంత దృఢమైనదో అంత మృదువైనది.ప్రతిరోజూ ఆప్రతిమ చూస్తాను. అట్లా చూచినప్పుడు నాలో కొత్త సత్తువ వస్తుంటుంది. దీనిని బట్టి మా దేశంలో మా భావ ధోరణి ఎట్లా ఉంటుందో మీకు కొంత వరకు అవగాహన కావచ్చును. అన్నిటికంటే స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తి గౌరవం, మానసిక స్వాతంత్ర్యం ఎక్కువైనవిగా మేము ఎంచుకుంటాము."

చరిత్రలో లింకన్ ఒక అమెరికన్ రాజకీయ లక్ష్యం కోసం ఒక అమెరికన్ యుద్ధంలో పోరాటం సల్పిన ఒక అమెరికన్ వ్యక్తిగా కనుపించినప్పటికీ ఆయన ప్రతిదీ తోడి మానవుల దృష్టితో ఆలోచించి దానిలో తోడి పౌరులకు అనువర్తింప జేసేవాడని నా నమ్మకం.

అమెరికన్ అంతర్యుద్ధం అమెరికా విధిని మించిన ప్రాముఖ్యం గలదని ఆయన నిర్వచించాడు. ఇది "సమస్త మానవ కోటికి" సంబంధించిన సమస్య అన్నాడాయన. దేశ సమైక్యతా రక్షణ ముఖ్య విషయం. ప్రజా ప్రభుత్వం అనేది పనికి రాదన్న భావం ప్రపంచంలో కలగ కుండా ఉండటానికి అమెరికన్ యూనియన్ రక్షణ అవసరమని ఆనాడు ఆయన ఉద్ఘాటించాడు. లింకన్ చరిత్రాత్మకమైన గెట్టిస్‌బర్గ్ ప్రసంగంలో తన భావాలను స్పష్టంగా వెల్లడించాడు. ఆ ఉపన్యాసం మొత్తంలో అమెరికా అనే పదంగాని,యునైటెడ్ స్టేట్స్ అనే పదంగాని ఒక్కసారి కూడా ఉపయోగించక పోవటం గమనార్హమైన సంగతి. "ఈ ఖండం మీద మన పూర్వీకులు నిర్మించిన ఈ దేశం" అని అంటూ, "ఈ దేశం గాని స్వాతంత్ర్యాన్ని కోరి వరించే మరే దేశం గాని" కలకాలం మనగలదు అని ఋజువు చేయటానికే ఈ యుద్ధంలో పోరాటం జరుగుతున్నదని లింకన్ స్పష్ట పరిచాడు. "ఈ దేశం నూతన స్వతంత్ర జన్మ ఎత్తగలిగితే" ఈ యుద్ధంలో మరణించిన వారి త్యాగానికి ఫలితముంటుందన్నాడు. అయితే ఈ లక్ష్యం ఒక్క అమెరికాకే కాదన్నాడు. "ప్రజల చేత,ప్రజల కొరకు,ప్రజా ప్రభుత్వం, అనేది ఈ భూలోకంలో అంతరించ డానికి వీలులేదు అందుకే అంతర్యుద్ధంలో విజయంముఖ్యమైందన్నాడాయన. ప్రపంచంలో అనేక ప్రాంతాలలో ప్రజాస్వామ్య మంటే ప్రతి వారు అనుమానంతో, శంకతో చూస్తున్న కాలంలో లింకన్ అమెరికన్ ప్రెసిడెంటుగా ఉన్న సంగతి మరచి పోరాదు. ఈ నాడు ప్రజా ప్రభుత్వాలు ప్రబలంగా ఉన్నట్టు ఆ నాడు రాజరికాలు ప్రబలంగా ఉన్నవి. ప్రజా ప్రభుత్వ వ్యతిరేకులంతా ఆ నాటి అమెరికన్ యూనియన్ ఎంత త్వరగా అంతరించి పోతే అంత మంచిదని ఎదురుచూచారు. అమెరికా యూనియన్ నిలిచి ఉండటం వల్ల ప్రపంచంలో స్వాతంత్ర్యం అనే దానికి బలంచేకూరింది.

అంతర్యుద్ధంలో విజయం లభించడానికి, ఆయన మరణానికి మధ్య ఒక వారం రోజుల కంటే వ్యవధి లేదు యుద్ధంలో తనకు రుచించని పాత్ర నిర్వహించిన లింకన్ అప్పుడే అదే సమయంలో మరణించడం చరిత్ర వింతల్లో ఒక వింత. లింకన్ ఎప్పుడూ శాంతి ప్రియుడు. అమెరికా దేశాన్ని కాపాడడానికి తప్పనిసరి అయినప్పుడు మాత్రమే ఆయన యుద్ధానికి అంగీకరించాడు. బహుశః చరిత్రలో తమలోతాము కలహించుకొని వేల సంఖ్యలో సోదరులు సోదరులు చంపుకున్న ఇంత పెద్ద యుద్ధం చరిత్రలో ఇది ఒక్కటే నేమో! అన్య జాతుల స్వాతంత్ర్యంకోసం ఒక జాతి తమలో తాము చంపుకున్న యుద్ధం అదొక్కటే అంతర్యుద్ధం చివరిరోజులలో ప్రెసిడెంటు లింకన్ రెండవ ప్రెసిడెంట్ గిరి ప్రారంభోత్సవం సందర్భంలో అన్న మాటలు ఆయనలోని మానవతా దృక్పథానికి నిదర్శనం. "ఎవరి పట్లా ద్వేషం లేకుండా అందరి పట్లా దాక్షిణ్యంతో, భగవంతుడు మనకిచ్చిన వివేకంతో సక్రమమైనదని మనం తెల్సుకొన్న దాని పట్ల దృఢంగా ఉంటూ ఇప్పుడు మనం పూనుకొన్న కార్యాన్ని పూర్తి చేద్దాము. దేశం పొందిన గాయాలు మాన్పటానికి యుద్ధంలో పని చేసిన వారి సంగతి పట్టించుకొంటూ వీర స్వర్గం అలంకరించినవారి సతీమణులకు వైధవ్యభారాన్ని గుర్తెరిగి,వారి పిల్లల సంగతి ఆలోచిస్తూ మనం న్యాయమైన, సుస్థిర శాంతిని మనకూ, అన్ని దేశాలకూ సాధించ వచ్చును." అన్నాడాయన.

లింకన్ బ్రతికే ఉంటే ఆ తరువాత దశాబ్దంలో చరిత్ర ఎట్లా నడిచేదనే ఊహాగానం చేయటం అర్థం లేనిపని. అయినా, ఆయన జీవించి ఉంటేతన రెండవ సారి ప్రారంభోత్సవంలో చెప్పిన అంశాలను సాధించటానికి ఆయన కృషిచేసి ఉండేవాడని నమ్మకంగా చెప్పుకో వచ్చును "ప్రజల చేత, ప్రజలకొరకు, ప్రజల ప్రభుత్వం" అనే దానికోసం, దేశ సమైక్యత కోసం ఎంత గట్టిగా పోరాడాడో వీటికోసమూ అంతగా పోరాడి ఉండేవాడే.

దేశ సమైక్యతా రక్షణకు, ప్రజాస్వామ్య రక్షణకు ఆయన చేసిసాధించిన విజయాలు గొప్పవే కాని, బానిస వృత్తి నిర్మూలన విషయంలో ఆయన అంతగట్టి చర్య తీసుకొన్నందుకే ప్రపంచం అంతా ఆయనను ప్రశంసించింది.

సూఆర్లియన్సులో యువకుడుగా ఉండగా నీగ్రో బానిసల కష్టాలు కళ్లారా చూచిన నాటి నుంచి లింకన్‌కు ఈ బానిస వృత్తిపట్ల వ్యతిరేకత ప్రబలింది. ఇలినాయ్ రాష్ట్ర విద్యా సభలో తన 30వ ఏటలోపలనే ప్రతిపాదన ప్రవేశపెట్టి బానిసవృత్తి అన్యాయమూ, దుష్ట పద్ధతి ప్రాతిపదికగా ఏర్పడనట్టిదని ఉద్ఘాటించాడు.

అయితే, ఈ సమస్య ఎంత క్లిష్టమైనదో లింకన్ గుర్తించక పోలేదు. మొదట దాని వ్యాప్తిని అరికట్టే కృషి సాగించాడు. ఆ తరువాత దాని నిర్మూలనకే కృషి జరిపాడు. కాన్సర్ నిర్మూలనకు శస్త్ర చికిత్స వంటి అర్థంలో అయితే లింకన్ బానిస వృత్తి నిర్మూలనా వాదికాడు. ఆయన క్రమేణా దానిని నిర్మూలించ బూనుకొన్నాడు.

అమెరికా అంతటా అంతర్యుద్ధం అలముకొనిఉన్నప్పుడు—అప్పటికి లింకన్ ప్రెసిడెంట్ అయి ఇంకా రెండు నెలలు పూర్తి కాలేదు—దేశ సమైక్యతా రక్షణ ప్రజా స్వామ్య సూత్ర ప్రతిష్ఠాపన ఇవే ముఖ్య సమస్యలు అయినవి. అసలు యుద్ధానికి కారణమైంది. బానిసత్వం. అయితే అసలు యూనియన్ నుంచే విడిపోవాలని దక్షిణాది రాష్ట్రాలు తలకొన్నప్పుడు దేశ సమైక్యత ముఖ్య సమస్యగాపరిణమించింది. ప్రజాస్వామ్య సూత్ర పరిరక్షణ ఉత్తరాదికి ముఖ్య లక్ష్యమయింది.

1803 జనవరి ఒకటో తేదీని లింకన్ ఒక హఠాత్తు చర్య తీసుకొన్నాడు దక్షిణాది రాష్ట్రాలలో ఉన్న 40 లక్షల మంది నీగ్రో బానిసలకు బంధవిమోచనం కలిగించే "విముక్తి ప్రకటన" చేశాడు. ఇంత గొప్ప మానవతా చర్య యుద్ధంలో భాగంగా మాత్రమే సాధ్యమయింది. లింకన్‌కు ప్రెసిడెంట్‌గా ఈ అధికారం లేదు.అమెరికా సర్వ సేనాని హోదాతో ఆయన ఈ "విముక్తి ప్రకటన" చేశాడు. అమెరికా ప్రెసిడెంట్‌కు సర్వసేనానిగా కూడా అధికారం ఉన్నది.

యుద్ధ చర్య అయినా కాకపోయినా ఈ "విముక్తి ప్రకటన" తానుచేసిన అతి గొప్ప కార్యం అని లింకన్ తృప్తి చెందాడు. "నా పేరు చరిత్రలో కి ఎక్కడమంటూ జరిగితే అది ఇదిగో ఈ ప్రకటన మూలంగానే జరగాలి. నా హృదయం అంతా ఇందులోనే ఉన్నది" అన్నాడు లింకన్.

కాన్ఫెడరేషన్ సైన్యాలమీద విజయం లభించింది. ఆ తరువాత అమెరికా రాజ్యాంగానికి 13 వ సవరణ ప్రతిపాదన జరిగింది. లింకన్ దానిమీద సంతకం పెట్టాడు. "నేరానికి విధించే శిక్షగా తప్ప..... మరే విధంగానూ, బానిసత్వంగాని బలక్కాని ఇష్టానికి వ్యతిరేకంగా ఊడిగం చేయించటంగాని అమెరికాలో ఉండగూడదు..." అని అందులో ఉన్నది.

అయితే ఈ సవరణను అమెరికా రాష్ట్రాలలో నాల్గింట మూడు వంతులు ధృవ పరచటం లింకన్ చూడలేదు. 1805 డిసెంబరులో ఇది పూర్తిఅయింది. ఆయన అంతకుముందే హంతకునిచేత బడినాడు.

లింకన్ మనీషి

లింకన్ స్వభావం ఎట్టిది? ఈ ప్రశ్నకు ఇదమిద్ధంగా సమాధానం ఇవ్వటం నాకు సాధ్యం కాదు. అనేక విధాల ఆయన బహు విచిత్రమైన మనిషి. ఆయన లోపల, వెలుపల గల అనేక క్లిష్ట శక్తులు ఆయనను అట్లా రూపొందించినవి.

లింకన్ సాహిత్యం చదివితే ఆయన ఎంతటి విచిత్రమైన వ్యక్తో అర్థం అవుతుంది. లింకన్ గురించి ఉన్నన్ని పుస్తకాలు మరే చారిత్రక వ్యక్తి గురించి వ్రాసి ఉండలేదంటారు. ఆయన కథ దార్ధ్రి పృథమయుడు. భావనా శక్తి గలవాడు, ఆయన గురించి వ్రాసిన ప్రతిదానిలోనూ ఇదే ప్రధానంగా ఉంటుంది, కన పడుతుంది.

అబ్రహాం లింకన్ చాలా చిన్నవయసునుంచి వైకి వచ్చినవాడు. ఆయన ప్రెసిడెంటు గిరికిపోటీ చేస్తున్నప్పుడుఆయన జీవితంగురించి కొన్నిసంగతు లేవైనా చెప్పవలసిందిగా ఒక జీవిత చరిత్రకారుడు కోరగా "అది అంతా ఒక వాక్యంలో చెప్పవచ్చును. ఆ వాక్యం గ్రే రచించిన ఎలెజీ (శోకరస కావ్యం)లో కనుపిస్తుంది. "అతి క్లుప్తమైన,నిరాడంబరమైన పేదవాళ్ళ చరిత్ర" అది అని వ్రాశాడు. సరిహద్దు ప్రాంతాల అమెరికన్లు చాలా కటువుగా ఉంటారు అయితే ఎవరూ లింకన్ అంత కటువుగా ఉండరు. కెంటకీ రాష్ట్రంలో హార్డిన్ కౌంటీ (మండలం)లో ఒక చిన్న కొయ్యకుటీరంలో పుట్టాడు. చిన్న ఊరు క్షేత్రంలో వ్యవసాయం చేసి జీవించాడు. ఈ నాటికి కూడా లింకన్ జన్మస్థానం చుట్టుపట్ల ప్రదేశం అంత పచ్చగా ఉండదు, లింకన్ 8 ఏళ్ళు నిండక ముందే కుటుంబంతో కలిసి రెండుసార్లు ఎత్తి వెళ్ళాడు. చివరికి ఒక శీతాకాలంలో చాలా దూరం వెళ్ళి ఇండియానా రాష్ట్రంలో స్థిరపడ్డారు. ఆ తొలిశీతాకాలంలో వాళ్ళ కుటుంబం ఎముకలు కొరికే ఆ చలిలో వెచ్చని ఇల్లు అయినా లేకుండా ఒకకుటీరంలో గడిపారు.

ఇండియా వాతావరణానికి ముఖ్యంగా దక్షిణ భారత దేశ వాతావరణానికి ఎంతో తేడా ఉంది. గడ్డి కట్టుకుపోయే ఆ చలిలో ఎట్లా బ్రతకటం సామాన్యమైన సంగతి కాదు.

లింకన్ బాల్యంలో చిట్టడవులలో రాతి నేలలలో గొడ్డలితో చెట్లుకొడుతూ నేల దున్నుతూ కష్టించే వాడు. పెద్దవాడైన తరువాత ఇతరుల దగ్గర పనికి కుదిరాడు. రవాణా నావలమీద కుదిరాడు.హైయో, మిసిసిపీ నదుల మీద ఈ నావలు తిరుగుతుండేవి ఇక్కడ జీవితం ఎట్లా ఉంటుందో మార్క్ ట్వేన్ బాగా వర్ణించాడు. లింకన్ ఆ చుట్టుపట్ల అన్ని పనులుచేసేవాడు. తరువాత ఒక దుకాణంలో గుమాస్తాగా చేరాడు. గ్రామ పోస్టు మాస్టరుగా పని చేశాడు. సర్వేయర్ గా పనిచేశాడు

లింకన్ ఇలినాయ్ రాష్ట్రంలోస్పింగ్ ఫీల్డుచేరేవరకుఅమెరికన్ సరిహద్దుప్రాంత కష్టజీవులే ఆయనకుఅనుంగుచెలికాళ్ళు. ఆమెరుటు తిండితినేవాడు. వాళ్లలాగానే మొదట దుస్తులువేసుకొనే వాడు. మొరటు హాస్యంలో తానూ ఆనందం పొందేవాడు. ఆ ఆటలే ఆడే వాడు.

ఈ చిన్నవాటి అనుభవాలు లింకన్ భావి జీవితాన్ని రూపొందించటంలో ఎంతో పని చేసినవి. సామాన్య ప్రజలంటే, వారి శక్తి సామర్థ్యాలంటే ఏమిటో వీటివల్ల ఆయనకు తగినంత అవగాహన అంతబట్టింది. అందువల్ల సరైన నిర్ణయాలు ఆయన చేయగలిగాడు.

అంతర్యుద్ధం కాలంలో కొంత మంది సైనికులతో లింకన్ ఇట్లా అన్నాడు: "ధైర్యోపేతులు, బలవంతులు అయిన వారిమీదనే స్వేచ్ఛా ప్రభుత్వం, స్వేచ్ఛా వ్యవస్థల రక్షణకు మనం ఆధారపడాలి. దేవుడు సామాన్య ప్రజల్ని ప్రేమిస్తాడు. వాళ్ళను అంత మంది నీ ఆయనే సృష్టించాడు."

శ్రమమీదనుపట్ల లింకన్‌కు చాలాగట్టి నమ్మకం, గౌరవం ఉన్నది. "26 సంవత్సరాల క్రిందట నేనొక కూలిని అని చెప్పుకొనటానికి నాకేమీ విడియము లేదు. మానవ సౌకర్యాలన్నిటికి పరిశ్రమే మూలాధారం" అన్నాడొక సారి.

కూలికి కష్టం చేసే వారు ఒక నాడు యజమానులు కూడా కావటానికి వారికి పూర్తి అవకాశాలు ఉండాలని లింకన్ నమ్మకం. స్వేచ్ఛ గల మానవుడెవడూ, కూలిగా జీవితం ప్రారంభించాడు గనుక కూలిగానే తను జీవితం చాలించాలనే దెక్కడా లేదు అమెరికా స్వాతంత్ర్య ప్రకటనలో "మానవులంతా సృష్టిలో సమానులే" అన్న వాక్యం లింకన్‌కు అర్థ భరితమైనది. అందరికి సమానావకాశాలుండటమే ఆయన దీనికి చెప్పిన అర్థం.

అమెరికాలో పశ్చిమాభి ముఖంగా విస్తరిల్లిన అభివృద్ధికి ఆధారం అబ్రహాం లింకన్ కాలంలో పుట్టిన చట్టాలే నన్న సంగతి ఈనాడు అమెరికన్లు సైతం చాలా మంది మరిచిపోయినారు. 1869 లో హోమ్‌స్టెడ్ చట్టం చేయించింది ఆయన. దీని ప్రకారం కొన్ని సంవత్సరాలు స్థిరంగానివాసముండి కృషి చేసిన వారికి అక్కడ 160 ఎకరాల మీద హక్కుభుక్తాలు ఏర్పడగలవు. పలనపచ్చి స్థిరపడిన వారికి ఉచితంగా భూమి లభించటానికి ఇదే మొదలు. "లాండ్ గ్రాంట్ కాలేజీ" చట్టమనే విద్యాభివృద్ధి చట్టంలింకన్ ప్రెసిడెంట్ గిరి ముడటితరములో ఏర్పడ్డది. ఉన్నత ఎదార్థ సంస్థల నిమిత్తం ఒక్కొక్క రాష్ట్రంనుంచిఎంత రెండరు ప్రతినిధులు ఉంటే అన్ని 30 వేల ఎకరాలు భూమిని ఫెడరల్ ప్రభుత్వం ఆ రాష్ట్రానికి ఇస్తుంది. ఏ రాష్ట్రానికి 90,000 ఎకరాలకు తక్కువ కాకుండా ఉదు. ఈ చట్టం పరంగానే అమెరికన్ స్టేట్ విశ్వ విద్యాలయాలు ఉద్భవించినవి. లింకన్ బాల్యంలో చదువుకోసం ఎంతో కష్టపడ్డవాడు గనుక విద్యాభివృద్ధికి ఇంతటి దోహదం చేకూర్చినాడు

లింకన్ హాస్యోక్తులు

లింకన్ గురించి, ఆయన హాస్యప్రియత్వం గురించి ఎన్నో ఉదంతాలున్నవి. లింకన్ తన బూట్లకు ఎప్పుడూ తానే పాలిష్ పెట్టుకునేవాడు. వైట్ హౌస్‌లో కూడా అట్లాగే చేసేవాడు. ఒకసారి ఒక ఆంగ్లేయ అతిథి అది చూసి మా దేశంలో ఎవరూ వాళ్ళబూట్లకు వాళ్లు మెరుగు పెట్టుకోరండీ అన్నాడట. లింకన్ బూటుకు మెరుగు పెట్టుకుంటూనే "అయితే మరెవరి బూట్లు మెరుగుపెడతారేమిటి" అన్నాడట.

ఒక అతిథిగా మాట్లాడే రాజకీయవేత్త గురించి ఒకసారి లింకన్ "చిన్న విషయాన్ని చాలా మాటల్లో చెప్పటం ఆయనకే చెల్లును" అన్నాడట.

అంతర్యుద్ధం లింకన్ మనస్సును ఎంతో వ్యథ పెట్టింది. యుద్ధం తర్వాత యుద్ధంగా జరుగుతుంటే ఆయన హృదయం దహించుకుపోయేది. "ఇక నా జన్మలో సంతోషం అనేది చూడలేనేమో" అని ఒకసారి తన బాధ వ్యక్తం చేశాడు.

ఉరిశిక్ష పడినవాళ్ళకు లింకన్ అదే పనిగా క్షమాభిక్షం పెట్టటం సైనికాధికారులకు నచ్చలేదు. ఒకసారి 20 మందికి ఉరిశిక్షలు ఆమోదించవలసిందిగా ఒక సైనికాధికారి లింకన్‌ను కోరాడు. "ఇప్పటికే వైధవ్య భారంతో విలపిస్తున్న అనాథలు అమెరికాలో చాలా మంది అయినారు. దయచేసి ఇంకా వాళ్ళ సంఖ్య పెంచమని కోరలేకండి. నేను మాత్రం ఆ పని చేయలేను" అని లింకన్ సమాధానం.

ఈ వ్యక్తి అంతర్యుద్ధకాలంలోనూ, హత్యానంతరమూ ప్రపంచంలో స్వాతంత్ర్య ప్రియులందరికీ ఉత్సాహకారి అయినాడు.

ప్రఖ్యాత రష్యన్ కవి లియో టాల్‌స్టాయ్ ఒకసారి కాకేసస్‌లో ఒక కొండజాతి నాయకుని అతిథిగా ఉండటం జరిగింది ఆయన ఆ రాత్రి ప్రపంచంలో గొప్పవారిని గురించి టాల్‌స్టాయ్ చెబుతున్నాడు. అలెగ్జాండర్ మొదలు నెపోలియన్ దాకా ఎందరినో గురించి చెప్పాడు. కాని అతనికి సంతృప్తి కలగలేదు. "ఇన్ని చెప్పారు బాగానే ఉంది కాని ప్రపంచంలో మహాసేనాని, మహా పరిపాలకుడు అయిన ఒకర్ని గురించి చెప్పనేలేదు. ఆయన గురించి కొంచెం చెప్పండి. మాట్లాడితే ఖంగుమనే ఆయన కంఠధ్వని, నల్లతేలు సూర్యోదయమైనట్లుండే ఆయన వాలం: వజ్రకంటే కఠినమైన చర్యలు, వెన్నకంటే మెత్తనైన హృదయం అయినది. తనకు మహా విరోధులైన వారి తప్పులను సైతం మన్నించగల ధీశాలి ఆయన. ఆయన పేరు లింకన్, ఆయన అమెరికావాడు, ఆయన గురించి చెప్పండి" అన్నాడట.

రష్యాలో నాగరికులైనటాల్‌స్టాయ్ లింకన్ గురించి ఇట్లా చెప్పాడట: "భావగంభీర్యమూ, నైతిక శక్తి కలిగిన మహానుభావుడు లింకన్ ఒక్కడే... చిన్నవాడుగా ఉండి పెద వాడైన వ్యక్తి...తనలో ప్రపంచాన్నిగాక ప్రపంచంలో తనను చూచుకో గోవన మనిషి ఆయన."

ఇటీవల వరకు అమెరికాలో రాయబారిగా ఉండి అమెరికన్లు మరువజాలని మంచితనాన్ని వారికి తిరిగి వచ్చిన శ్రీ జి. ఎల్. మెహతా లింకన్ గురించి చెప్పాడు, కొన్నాళ్ళ క్రిందట ఢిల్లీలో లింకన్ సొసైటీలో "గాంధీ-లింకన్" అనే ప్రసంగంలో గాంధీ, లింకన్లగురించి వక్కాణించి చెప్పారు.

గాంధీ-లింకన్ ఇద్దరూ ఒక్కవలచట వారే. లింకన్ కొంచెం పొడుగుగా బక్కగా ఉంటాడు. అయితే ఇద్దరిలోనూ వెలుగు ఉన్నది. అంతః ప్రపంచం ఉన్నది. ఇవే ఎవరినైనా ముగ్ధుల్ని చేసేవి.

ఇద్దరూ మొదట లాయర్లు. పిన్న తనంలో ఇద్దరూ కష్టాలు పడ్డవారే. అయితే చెరొక విధంగా ఇవి అనుభవించారు. ఇద్దరిలోనూ నిజమైన గొప్ప లక్షణాలు ఉన్నవి. శీల, మానసిక పెంపుశక్తి గలవారిద్దరూ.

తమ తప్పులను తెలుసుకో గల శక్తి ఇద్దరికీ ఉన్నది. వాటిని అంగీకరించగల సాహసం ఉన్నది. గాంధీజీ స్వీయ చరిత్రలో తాను చేసిన "బ్రహ్మాండమైన తప్పిదాలు" గురించి చెప్పుకొన్నాడు. లింకన్ గురించి ఆయన కాలపు రచయిత హెర్నిడన్ గ్రీలీ ఇట్లా అన్నారు:

"ఏదైనా వింటాడు. గ్రహిస్తాడు. పరిస్థితుల, సంఘటనల నుంచి పాఠాలు నేర్చుకోటానికి సంతోషంగా అంగీకరిస్తాడు. అవి ఎంత అరుచికరంగా ఉన్నా సరే. ఆయన మరింత వివేకంతో, మరింత నిదానంగా జాగ్రత్తగా ఏయేటి కాయేడు గడిచాన్ని పరిశీలించుకొనే వాడు. అట్లా చేయని ఏడాది ఆయన ఎరుగడు."

లింకన్ ప్రెసిడెంట్ అయినప్పుడు పడిచాదివారితో రాజీపడి సరిపెట్టుకోటానికి సిద్ధపడినాడు. కాని దేశ సమైక్యతా రక్షణ విధి తనపై బడ్డప్పుడు దానిని ఏ మాత్రం విస్మరించలేదు. అనేకసార్లు గాంధీజీ సైతం "లొంగిపోటానికి చూస్తున్నాడు"అన్న విమర్శకు మిత్రుల నుంచి శత్రువుల నుంచి కూడా

(మిగతా 4 వ పేజీలో)

మద్యపాన నిషేధం

స్వామి సీతారాం

చేసితిమి. ఈ బెల్లము చేయు విధానము సర్కారు తరఫున శ్రీ కాట్రగడ్డ శేషాచలంగారు ఇచ్చట ప్రత్తి ప్రయోగములు చేసిరి. ప్రదర్శనలు కూడా చేసిరి. సెంటిపూయ్యగలు తవ్వి దానిద్వారా తాపానకము (Rot) నుండి పంచదార చేయవచ్చునని తెలియజేసి యుండిరి.

1947 ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యము వచ్చి ఆంధ్ర ప్రభువుల పరిపాలన అంతరించిన పిమ్మట డాక్టరు రాజేంద్ర ప్రసాద్ గారు మనదేశ ఆహార మంత్రియై, దేశవ్యాప్తంగా ఈ పరిశ్రమనభివృద్ధి చేయుటకై శ్రీ గజానన నాయక్‌గారిని భారత ప్రభుత్వ గౌరవ సలహాదారుగా పిలిపించిరి. వారు దేశవ్యాప్తంగా ప్రయోగములు చేయమొదలిడిరి. వారు అఖిల భారత శాస్త్ర సౌభాగ్య దినము డిసెంబరు 28 అని నిర్ణయించిరి. ఆ దినమే ఈ తాటి బెల్లపు శాఖను ప్రభుత్వ ఆహార శాఖక్రింద చేర్చుకొనిరి.

బొంబాయి ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు ఏర్పడిన పిమ్మట శ్రీగజానన నాయక్‌గారిని బోర్డుతరపున పనిచేయుటకు కోరియుండిరి. ఆ బోర్డు యిప్పుడు కమిషను అయినది. ఇప్పుడు వారి కార్యస్థానము బొంబాయి రాజ్యములోని దహానులో పెట్టినారు. అచ్చటనే యీ పరిశ్రమలో ప్రయోగములు, పరిశోధనలు చేయుచున్నారు.

బొంబాయి బోర్డువారును, కమిషను వారును శ్రీగజాననానాయక్‌గారును నిర్మాణ కార్యక్రమ సంస్థల ద్వారాను, రిజిష్టర్డు సంస్థల ద్వారాను, సహకార సంఘముల ద్వారాను దీని నభివృద్ధిచేయ ఇష్టపడు చున్నారు. ఇప్పటికి సహకార సంఘములే మేలైన వని నిర్ణయించినారు. అఖిల భారత సహకార మహాసమ్మేళనము నొక దానిని యేర్పాటు చేసియున్నారు. అన్ని సంస్థలు సహకార సంఘములుగా మారి అఖిల భారత సహకార మహాసమ్మేళనములో అనుబంధ సంస్థలుగా చేరవలసియున్నవి. ఇక ముందు యీ పరిశ్రమలో పాటుపడువారు, సహకార సంఘములుగా యేర్పడుట అనివార్యమైనది. ప్రతి రాజ్యములో యేర్పడిన స్టేట్ ఎడ్యయిజరీ బోర్డు వీటినే ప్రోత్సహించుచున్నది. సహకార సంఘములో ప్రతి కార్మికునకు భాగస్వామిగానుండుటకు, తనసైపుణ్యమునుప్రదర్శించుటకు అవకాశమేర్పడును. సాంకేతిక శాస్త్రజ్ఞుడును, ధనాఢ్యులును యీ సహకార సంఘములో చేరి తమ బుద్ధి, ధన బలములనుపయోగించి సామాన్యన కెంత యోమేలు చేయవచ్చును.

ఆంధ్ర ప్రదేశ్ సర్కారు జిల్లాలలో అనేక వందల నీరా సహకార సంఘములు యేర్పాటైనవి. ఇలా సహకార సంఘము లేర్పరుచుటలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకంటే ముందంజ వేసియున్నది. కాని ఈ సహకార సంఘములు నిజమైన నీరా సహకార సంఘములా? లేక వాని పేరుతో వ్యవహరించు పుల్లకల్లు సంఘములా అని కొంత మందికి బలీయమైన అనుమానము కలదు. జిల్లా ప్రణాళికా సంఘములును, ఈ విషయముపై తమ సందేహములను బాహాటముగా ప్రకటించుచున్నవి. గాంధీ ఆశ్రమ స్థాపకులగు శ్రీ ఎన్నెని సుబ్రహ్మణ్యం గారు యీ విషయమై సర్కారుకు బహిరంగ లేఖలు పంపియున్నారు. ఈ సహకార సంఘములు అనుమానించుటకు కొంత అవకాశము కలదు. వీటి ద్వారా అవినీతి వ్యాపక మగుచున్నట్లు అనుమానము కలుచున్నది. ఇట్టి అనుమానములు నివారింపజేయుట ప్రభుత్వ కర్తవ్యమైయున్నది. వారు విచారణజరిపి నిజానిజములను బయట పెట్టవచ్చును. లేదా యీ శాఖ నంతటినీ స్టేటు ఎడ్యయిజరీ బోర్డువారికి అప్పగించి, బొంబాయి ఖాదీ కమిషను వారి నియమాలకు లోబడియున్న స్టేటు ఎడ్యయిజరీబోర్డు పాలనలోనుంచవచ్చును. ప్రతిజిల్లాలోను అనుమానమున కతీతమైన కొన్నిసంస్థలు యీ పరిశ్రమ యందు పనిచేయుచున్నవి. వాటి పరిసరములయందున్న సహకార సంఘములలో తయారగు బెల్లమంతయు ఈ నిష్కర్ష సంఘముల కప్పగించవచ్చును. లేదా స్వారీ కంపెనీలాంటి ఒక స్వదేశ సంస్థను స్థాపించి దానికి అన్ని జిల్లాలలోని అన్ని సహకార సంఘముల బెల్లమంతయు అప్పగించవచ్చును. దానివలన దేశమున కెంతయో మేలు కల్గును. నీరా సహకార సంఘములు తాము ఉత్పత్తి చేయు నీరాలో నూటికి 10 వంతులు నీరాగా అమ్మినను అమ్మవచ్చును. మిగిలిన 90 వంతులు బెల్లముగాతయారుచేసి యీ పరిశ్రమనభివృద్ధి చేయు సంఘముల కప్పజెప్పవచ్చును.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నీరా తీయు తాటిచెట్లకు సర్కారు తరఫున పన్ను విధించినారు. అట్లు పన్ను వేయుటవలన పుల్లకల్లు అభివృద్ధియగునే కాని, నీరాకు ప్రోత్సాహము లేదు గత రెండు సంవత్సరముల నుండి యిక్కడ తాటి బెల్లపు పరిశ్రమ నడచుచున్నది. సర్కారు పన్ను విధించినయడల నీరాలో పనిచేయు కార్మికుల కందరికిని వారికి జీవనోపాధికలుగక, వారు క్రమేణా చాలించుకొందురు.ఈపన్నును గూర్చి బీహారులో జరిగిన తాటిబెల్లపు ప్రచారకుల సమావేశములోఖండించిరి.

శ్రీ గజాన నాయక్‌గారు ఖాదీ గ్రామోద్యోగ పత్రికలో వ్యాసము వ్రాయుచు ప్రభుత్వము చెట్లకు పన్ను వేయుట తగదని సలహా చెప్పిరి.

ఈ తాటిచెట్లు గీయువారికి జీవనోపాధి కల్పించుట ఒకముఖ్యమైన విషయమే కాని రాజ్యాంగచట్టపు ఆదేశ అధ్యాయములో చెప్పియున్న సంస్కారమునమలుటకై జరుపుట ముఖ్యమైయున్నది. మహాత్మాజీతలపెట్టిన మద్యపాన నిషేధ ఉద్యమమును ఏ రాష్ట్ర ప్రభుత్వం ధనాశచేత వదలి పెట్టరాదు. 1920 సంవత్సరము నుండి కాంగ్రెసు చరిత్ర తెలిసినవారు యీ సంస్కారములను వ్యాపింపజేయుటకు ఎట్టికష్టనష్టములకు లోనైనో ఎదిగియే యుందురు. ఎట్లు దేహబాధనొందినో చరిత్ర ప్రసిద్ధమై యున్నది. కాన యీ పవిత్ర ఉద్యమమును, జాలిచేత భగ్నముచేయకుండా, మహాత్ముని ఉద్దేశ్యమును, సంకల్పమును భగ్నము చేయకుండా ప్రజలును, ప్రజా ప్రభుత్వమును తోడ్పడవలయును,

శ్రీ వినోబాజీ సాగించుచున్న భూదానమువంటిదే యీస్వాధువృక్ష దానము యని ఎంచి ఒక్కొక్క కల్లుగీత వానికి 50 చెట్లు ఉచితముగా యిచ్చిన యడల వానికి ఒకయకరము మాగాణి యిచ్చినట్లుఅగును. హిందూ దేశములో తాటి, ఈత వగైరా చెట్లు పది కోట్లకు పైచిలుకు వున్నవి. 50 లేక 100 చెట్లు ఉద్యోగము పోయిన గీత పనివారికిచ్చే యడల వానికి జీవనోపాధియు కల్గును, పరిశ్రమయు అభివృద్ధి యగును.

పూర్వము శ్రీ బుద్ధ భగవానుడు మొదలగు మహనీయులు తలపెట్టిన విశుద్ధ జీవనమునకు, యీ మద్యపానమునకు మత్తు పదార్థ సేవనకు విరుద్ధ మగుటచేత ఆయా సంస్కరణాభిలాషులైన రాజులు యీ మద్యపానమును నిషేధించు సంస్కరణను వ్యాపింపజేసిరి. ప్రజాభిప్రాయమును ప్రబోధించిరి. అందుచేతనే సురా

నక్షత్ర ఫలితాలు

టి. ఎస్. పి. శాస్త్రి

ఫిబ్రవరి 15 నుంచి
ఫిబ్రవరి 21 వరకు

ధరలు:- వెండి,బంగారాలు 19 ఉదయం వరకు మందం. మధ్యాహ్నం నుంచి తేజి. ప్రత్తి నూలు 18వరకుమందం. 19 నుంచి తేజి. నూనెలు, వేరుసెనగపప్పు 17నుంచి తేజి. ధాన్యాలు అపరాలు స్వల్పముగా తగ్గును.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఈ వారం మీకు యోగదాయకంగా ఉంటుంది. డబ్బులావాదేవీలు అనుకూలంగా జరుగుతాయి. నూతన వ్యవహారాలు, ముఖ్యమైన సంప్రదింపులు పూర్తి చేస్తారు బంధువర్గములో శుభ కార్య సంబంధమైన పనులు మీ చేతిమీదుగా జరుపుతారు. గవర్నమెంటు అధికారులతో పనులు పూర్తి చేస్తారు. దస్తావేజులు మొదలగు ముఖ్యమైన వ్రాతకోతలు పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. అప్పుడుప్పుడు విసుగుదల, కోపం కలగ వచ్చు.

విద్యార్థులకు ఉత్సాహం పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలు తృప్తిగా సాగిపోతాయి. ఉద్యోగంలో హోదా పెరిగే అవకాశాలున్నవి. 15 సంతోషం, సద్గోష్ఠి, వినోదాలు, 16, 17 కుటుంబ చికాకులు, వివాదాలు, డబ్బు ఖర్చు, 18,19,20 శుభ లేఖలు, ధైర్య సాహసాలు, ఉత్సాహం, 21 అనవసరపు త్రిప్పట, బంధు విరోధం.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

మీకు ఈ వారం కార్యసాధనకు అనుకూలంగా ఉంది. మీకు ఏ పనులయందైనా నిర్భయంగా ముందుకు సాగుతారు. పట్టుదల పెరుగుతుంది. మీరు గొప్ప వారి సహవాసం చేస్తారు. సహాయం కూడా లభిస్తుంది. గవర్నమెంటుకు సంబంధించిన పనులు, కోర్టు వ్యవహారాలు జయప్రదంగా సాగుతాయి. పది మందిలో మీ మాట చలామణి అవుతుంది. స్థిరాస్తి వ్యవహారాలలో లాభం కలుగవచ్చు. డబ్బు ఇబ్బందులుండవు. కొన్ని సుదర్శాలలో వివాదాలకు దిగకుండా జాగ్రత్త పడాలి. మీ ఆరోగ్యం అంతగా బాగుండదు. శుభకార్యాలోచనలు ఒక నిర్ణయానికి వస్తాయి. వృత్తి వ్యాపారాలలో గౌరవం, ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో అభివృద్ధి కనపడుతుంది. 15 ప్రయాణాలు, వృధా ఖర్చులు, 16,17 పెద్దల దర్శనం, ధనలాభం, కార్యజయం 18,19,20 కుటుంబ వ్యవహారాలు, అనారోగ్యం, బద్ధకం, 21, శుభవార్తలు పుణ్యకార్యాలు, మిత్ర దర్శనం.

మిథునం

(మృగశిర 3, 4 ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

ఈ వారం మీకు శ్రమపెరుగుతుంది. మీరు చేసే పనులు కలిసి వచ్చేటట్టు కనపడడం చివరికి చేతికందే సమయానికి ఆశాభంగం కలుగడం జరుగుతుంది. డబ్బు ఇబ్బందులు ఎక్కువ. అనవసరమైన వ్యవహారాలలో చికాకులు రాగల సూచనలున్నవి. మీరు సాధ్యమైనంత వరకు అన్ని రంగాలలో జాగ్రత్తగా ఉండడం మంచిది. కుటుంబ పెద్దలతో అభిప్రాయ భేదాలురావచ్చు, వాహనాల వల్ల గాయాలు వంటివి రాకుండా జాగ్రత్త పడండి. పుణ్యకార్యాలు నెరవేరుతాయి. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. వృత్తి వ్యాపారాలు విసుగుదల కలిగిస్తాయి. ఉద్యోగంలో మాట పడవలసి ఉంటుంది. 15 మిత్రగోష్ఠి, వినోదకాలక్షేపం, 16 ,17 డబ్బు నష్టం, అడ్డంకులు; 18, 19, 20 మృష్టాన్న భోజనం, కార్యజయం, సంతోషం, 21 అవమానం, బద్ధకం, కార్యభంగం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీకు ప్రస్తుతం యోగదాయకంగా జరుగుతున్నా కొందరు మీకు ఆటంకాలు కలుగచేసే ప్రయత్నాలు చేస్తారు అందువల్ల కొంత అశాంతి, ధన నష్టం కలుగుతుంది. నిత్య కృత్యానికి డబ్బులోటుండదు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. కుటుంబంలో ఆరోగ్యం బాగుండదు. మీరు నూతన పరిచయాలు చేస్తారు. సంఘ కార్యాలలో గౌరవం పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఉద్యోగంలో అధికారం పెరుగుతుంది 15 మనోధైర్యం, బద్ధకం, 16 నుంచి 21 కార్యజయం, అధికార్లతో సంప్రదింపులు, ఉత్సాహం, 21 అజీర్ణం త్రిప్పట విసుగుదల.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం, ధనిష్ట 1,2)

ఈ వారం కుటుంబ విషయాలలో అనుకూలత తక్కువ డబ్బు చిక్కులు పడుతుంటాయి. కొన్ని సర్దుబాట్లుచేయక నిష్ఠూరపడతారు. పనులు పూర్తి అయినట్లే ఎక్కువ కృషి చేసి తిరుగుతారు. ప్రయోజన ముండదు. డాంబికానికి ఇతరులకు వాగ్దానాలుచేసి నెరవేర్చలేకపోతారు. పిల్లల ఆరోగ్యం జాగ్రత్త పడండి. పుణ్యకార్యాలు అనుకూలంగానుండవు. వృత్తి వ్యాపారాలలో ఆస్థుల మార్పు అగుపడుతుంది. వృత్తి వ్యాపారాలలో శ్రమతో కూడిన లాభం కలుగుతుంది. ఉద్యోగంలోనభుగుతున్న ఒక ముఖ్య సమస్య ఈ వారంలో ఒక నిర్ణయానికి వస్తుంది. ప్రయాణాలు, వివాహాలకు సంబంధించి డబ్బు ఖర్చుచేస్తారు. గవర్నమెంటుకోసం చేస్తున్న పనులు పూర్తి అవుతాయి, ప్రయాణాలకు ఆటంకాలు రావచ్చు. స్వస్థతలేమి లాభిస్తుంది, అధికారంతో వృద్ధి కల్గుతుంది. వృత్తివ్యాపారాలు విసుగుదల చేస్తారు. ఉద్యోగంలో గౌరవ సూచనలు పరిగణించే అవకాశం ఉన్నది. 15 డబ్బుఖర్చు, కుటుంబచికాకులు, అనారోగ్యం, 16,17 శుభవార్తలు ఆస్థి వివాదాలు, ధనలాభం, కార్యసాధన, 18 నుంచి 21 త్రిప్పట, వివాదాలు, బంధుత్వం.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

గత రెండు మూడు వారాల కంటే ఈ వారం కొంతవరకు అనుకూలమైన మార్పులు వచ్చును. డబ్బు ఇబ్బందులు అంతగా ఉండవు. మనోధైర్యం ఉత్సాహం పెరుగుతుంది. భ్రాతృవర్గ బంధువులకు సహాయం చేస్తారు. మీరు ఎవరికోసం ఎదురు చూస్తున్నారో ఆ మనిషి మిమ్మల్ని వెతుక్కుంటూ మీ వద్దకు వస్తాడు. కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలం కల్గుతుంది. స్థిరాస్తివ్యవహారాలకు కాలంఅనుకూలం కాదు. వృత్తి వ్యాపారాలు వృద్ధి కాగల సూచనలున్నవి. ఉద్యోగంలో గౌరవం, పెరుగుతుంది. 15, 16, 17 అజీర్ణం, అల్పుల సహవాసం, డబ్బు ఖర్చు; 18 నుంచి 21 అధికార్ల సహాయం, విందు భోజనం, కార్య జయం, సంతోషం.

తుల

(చిత్త 3,4 స్వాతి, విశాఖ 1,2,3)

ఈ వారం మీరు ఆశా, దర్పంగా పైకి కనపడుతుంది. మీకు ఏ లోటు లేకుండా సుఖపడుతున్నారని అందరు అనుకుంటారు. మీరువేసే పెద్దప్లానులకు తగిన సహాయం రాకపోవడంవల్ల మీ ఉత్సాహం కొంత వరకు తగ్గుతుంది గౌరవం. మాట పలుకుబడికి లోటుండదు. డబ్బు ఇబ్బందులుండవు. ఖర్చు అంచనా కంటె ఎక్కువగా చేస్తారు. కుటుంబంలో శుభ సంతోష కార్యాలు నెరవేరే గలవు. కోర్టు వ్యవహారాలలో సంతోష వార్తల కోసం ఎదురు చూస్తూ ఉంటారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి,ఉద్యోగంలో ఉత్సాహం పెరుగుతుంది. 15 సంఘ కార్యాలు, విందులు, గౌరవనీయుల దర్శనం, 16 నుంచి 20 అనారోగ్యం, డబ్బు ఖర్చు, నౌకర్లతో వివాదాలు, 21 కార్యసాధన, ప్రయాణాలు, ధనప్రాప్తి.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీకు ఈ వారం అనుకున్నంత సంతృప్తి ఉండదు. ఏదో విధమయిన అశాంతి,ఆందోళన కలుగుతూఉంటుంది. అదీకాక మీ పౌరుషం, పట్టుదల కొంత వరకు తొందరకు కారణ మౌతుంది. అందువల్ల మీ పనులకు ఆటంకాలు వచ్చే అవకాశాలున్నవి. డబ్బులాభ ఇబ్బంది పడతారు. పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మాతృవర్గ బంధువుల నుంచి ఆందోళన కరమయిన వార్తలు రావచ్చు. స్థిరాస్తి వల్ల వివాదాలురాగలసూచనలున్నవివృత్తివ్యాపారాలలో శ్రమకుతగిన ఫలితాన్ని పొందలేరు. ఉద్యోగంలో వినుగుదల పొందుతారు. 15,16,17 మిత్రదర్శనం, సద్గోష్ఠి కార్యసాధన 18 నుంచి 21 అనారోగ్యాలు, విసుగుదల, కోపం, విరోధాలు

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఈ వారం మీరు జయప్రదమైనదే కాని సుఖవంతమైనది కాదు. ప్రతీపనిపైన వేసుకొని ఎక్కువ జవాబుదారీ వహిస్తారు. డబ్బు ఇబ్బందులుండవు ఖర్చులు పెరిగి పోతాయి. ఇతరులకు ఇచ్చిన అప్పు మీ అవసరానికి అందవు. కోర్టు వ్యవహారాలలో జయం కల్గుతుంది. దూరదేశంనుంచి శుభవార్తలు వస్తాయి. భ్రాతృ వర్గపు ఆరోగ్యం బాగుండదు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.వృత్తి వ్యాపారాలలోఅభివృద్ధి ఉద్యోగంలో అధికారం పెరుగుతుంది 15 మనోధైర్యం, బద్ధకం, 16 నుంచి 21 కార్యజయం, అధికార్లతో సంప్రదింపులు, ఉత్సాహం, 21 అజీర్ణం త్రిప్పట విసుగుదల.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం, ధనిష్ట 1,2)

ఈ వారం కుటుంబ విషయాలలో అనుకూలత తక్కువ డబ్బు చిక్కులు పడుతుంటాయి. కొన్ని సర్దుబాట్లుచేయక నిష్ఠూరపడతారు. పనులు పూర్తి అయినట్లే ఎక్కువ కృషి చేసి తిరుగుతారు. ప్రయోజన ముండదు. డాంబికానికి ఇతరులకు వాగ్దానాలుచేసి నెరవేర్చలేకపోతారు. పిల్లల ఆరోగ్యం జాగ్రత్త పడండి. పుణ్యకార్యాలు అనుకూలంగానుండవు. వృత్తి వ్యాపారాలలో ఆస్థుల మార్పు అగుపడుతుంది. వృత్తి వ్యాపారాలలో శ్రమతో కూడిన లాభం కలుగుతుంది. ఉద్యోగంలోనభుగుతున్న ఒక ముఖ్య సమస్య ఈ వారంలో ఒక నిర్ణయానికి వస్తుంది. ప్రయాణాలు, వివాహాలకు సంబంధించి డబ్బు ఖర్చుచేస్తారు. గవర్నమెంటుకోసం చేస్తున్న పనులు పూర్తి అవుతాయి, ప్రయాణాలకు ఆటంకాలు రావచ్చు. స్వస్థతలేమి లాభిస్తుంది, అధికారంతో వృద్ధి కల్గుతుంది. వృత్తివ్యాపారాలు విసుగుదల చేస్తారు. ఉద్యోగంలో గౌరవ సూచనలు పరిగణించే అవకాశం ఉన్నది. 15 డబ్బుఖర్చు, కుటుంబచికాకులు, అనారోగ్యం, 16,17 శుభవార్తలు ఆస్థి వివాదాలు, ధనలాభం, కార్యసాధన, 18 నుంచి 21 త్రిప్పట, వివాదాలు, బంధుత్వం.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారం కార్యక్రమాలకు సహాయపడతారు. మీరు ప్రయత్నించినా పనులు పూర్తి అవుతాయి కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో ఆదాయం తక్కువైనప్పటికీ ఇతరులకు ఇచ్చిన అప్పు వసూలు అవుతుంది. ఉద్యోగంలో ఒక పరిమితికి మించి పొదుపు చేయటం సాధ్యంకాదు. గడచిన రెండు మూడు సంవత్సరాలుగా జాతీయాదాయంలో నూటికి సుమారు 8 వంతుల పొదుపు చేయబడుతోంది. లోటు బడ్జెటు విధానం ద్వారా యీ మొత్తంలో కొంత భాగాన్ని రాబడుతున్నారు. పల్లిక్ రంగానికీ, ప్రైవేటు రంగానికీ కూడా యింకా డబ్బు అవసరం. ఈ డబ్బును ద్రవ్యోల్బణం వాటిల్లని విధంగా సమకూర్చుకోవలసి ఉంటుంది. విదేశాలు మనకు పెట్టిన అప్పులు తీర్చాలన్నా, వచ్చే ప్రణాళికకు అవసరమయిన యంత్రాలను, పరికరాలను దిగుమతి చేసుకోవాలన్నా మనం విదేశీ మారక ద్రవ్యాన్ని ఇనుమిక్కిలిగా ఆర్జించుకోవలసిఉంటుంది. భవిష్యత్తు విషయమేమి అంటే ఇప్పటికన్న ఎక్కువ పనులు పరిమితంగా కొనసాగే మాట నిజం. కాని దీర్ఘకాలిక దృక్పథం అవలంబించి చూస్తే మనకి ప్రశ్నలు ద్యోతకం అవుతాయి ప్రజలు ఇప్పటికంటె ఎక్కువ కష్టపడి పనిచేసి, ఇతోధికంగా ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉందా? పన్నుపాటలు లేని సిబ్బందికి ఎంతవరకూ పని కల్పించగలం? వ్యయం సహాయాన్ని విదేశీ సహాయంతో తగు విధంగా సంయోజితం చేసి నిరంతరాయంగా పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించలేమా?

నిర్దుష్ట విజయాలు

మన ఆర్థిక వ్యవస్థ నిన్న ఒడిదుడుకులు లోనైనా గడిచిన 7,8 ఏళ్ళలో దేశం చాలా దూరం పురోగమించింది. తొలి ప్రణాళిక ప్రారంభమయినప్పుడు జాతీయాదాయంలో నూటికి సుమారు 5 వంతులు మాత్రమే పెట్టుబడి రూపంలో లభించేది, ఆ ప్రణాళిక ముగిసే నాటికి పెట్టుబడి నూటికి 7 వంతులు వరకు పెరిగింది.ఇప్పుడది నూటికి 11వంతులు అయింది. వ్యవసాయంలో ఉత్పాదకశక్తి క్రమగతిని అభివృద్ధి చెందుతూ వచ్చింది. సమాజ వికాసం, జాతీయ వికాస కార్యక్రమాలు, సర్వతోముఖ గ్రామాభివృద్ధికి సాధనాలుగా రూపొందాయి. పారిశ్రామికోత్పత్తి బాగా పెరిగింది. రవాణా, గనులు, విద్యుత్తు సాంఘిక సేవా సౌకర్యాలు ఈ విధంగాలలో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించబడింది. అయిదు పదేళ్ళనాటి కంటే పురోగమనానికి మన ఆర్థిక వ్యవస్థ ఇప్పుడెంతో అనుకూలంగా ఉంది.

వ్యవసాయోత్పత్తి తగినంతగా పెరగక పోవడం వల్లనే, ఆంతరంగిక సంపత్తి అభివృద్ధి కాలేదు చెమటోడ్చి కాయకష్టం చేయడానికీ, పొదుపు చేయడానికీ, సమూహ యింకా సమాయత్త కాలేదు

రానున్న 20, 25 ఏళ్ళను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికను రూపొందించవలసి ఉన్నది. ఈ దృష్ట్యా కొన్ని లక్ష్యాలు కూడా రూపొందించబడ్డాయి. 1973-74 నాటికి తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయడం, భూమి మీద ఆధారపడే వారిని తగ్గించడం; యంత్రసామగ్రుల ఉత్పత్తికి పారిశ్రామికీకరించడం, ఉద్యోగావకాశాలు పెంపొందించడం, సంపదను, ఆదాయాలను మరింత సమానంగా పంపిణీ చేయడం.

ముందుగా చేయవలసిందే ప్రణాళికలను గూడా ఈ లక్ష్యాలను పురస్కరించుకొని రూపొందించవలసి ఉంటుంది. ఈ లక్ష్యాలు సిద్ధించాలంటే, ప్రణాళికలు ఎలా ఎలా ఎంచవలసి ఉంటుంది తృతీయ ప్రణాళిక క్రింద చేపట్టిన ప్రణాళికలు మన దృక్పథాన్ని రూపొందించుకోవలసి ఉంటుంది. రెండో ప్రణాళిక ప్రారంభమైన తర్వాత మన ఆర్థిక వ్యవస్థ కొన్ని ఒత్తిడులకు లోనైంది. ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్యానికి కటకట ఏర్పడింది. అయితే దీనిని బట్టి రెండో ప్రణాళిక మన తాహతుకు మించినదని, మూడో ప్రణాళికలో మనం ఆకాశానికి నిచ్చెనలు వేయకుండా లక్ష్యాలను కొంత తగ్గించుకుని మరింత తాపీగా పని చేయడం ముచిదని అనుకోవడం ఎంత వరకు సమంజసం అవుతుంది?

అంతరంగిక వనరుల దృష్ట్యానేమి, విదేశీ మారక ద్రవ్యం దృష్ట్యానేమి. ద్వితీయ ప్రణాళికలో అనుసరించిన మనం పాలా అవస్థ పడవలసి వచ్చిందనడంలో సందేహం లేదు. వస్తువుల భారం మోసుకున్న దాని కంటే చాలా ఎక్కువగా పెరిగారు. దీనికి తోడు భారీ ఎత్తున తరుగు బడ్జెట్లు ప్రవేశపెట్టవలసి వచ్చింది. ధరలు అరోజుకారోజు పెరుగుతూ వచ్చాయి. జీవన వ్యయం పెరగడంతో వేతనం, కూలి డబ్బులు పెంచవలసిందని అన్ని వైపుల నుంచి ఆందోళన బయలుదేరింది. చెల్లింపులు శేషం గూడా మొదట అనుకున్న దాని కంటె పెచ్చుగానే ఉంటోంది. దీనితో విదేశీ మారక ద్రవ్యపు నిల్వలు కనీస ప్రమాణానికి తగ్గిపోయాయి ద్వితీయ ప్రణాళిక పూర్తి అయేటప్పుడు 1311 కోట్ల రూపాయలు విదేశీ సహాయాన్ని మనం వినియోగించుకున్న వారం అవుతాము. అంటే తృతీయ ప్రణాళికలో ఈ ఋణాలను కొంతవరకు తగ్గించకపోతే కొంతవరకైనా మనం తీర్చవలసి ఉంటుంది. ఇతే ఇటువంటి చిక్కులు ఏ ప్రణాళికలోనైనా ఉంటాయి. యంత్రతంత్రసామగ్రి, పరికరాలూ దిగుమతి చేసుకోవలసిన దేశాలలో ఇవి మనవి.

అభివృద్ధి ప్రణాళికలకు మనం ఏ మాత్రం ప్రాధాన్యం ఇవ్వాలి అనేది మనకు ముఖ్యంగా ఆలోచించవలసిన విషయం, మనం తయారుచేసే ప్రణాళికలు మరీ పెద్దవైతే వాటికి డబ్బు సమకూర్చుకోవడం సులువు కాదనేది విస్తరమే. తలసరి ఆదాయం తక్కువైన దేశాలలో ఒక పరిమితికి మించి పొదుపు చేయటం సాధ్యంకాదు. గడచిన రెండు మూడు సంవత్సరాలుగా జాతీయాదాయంలో నూటికి సుమారు 8 వంతుల పొదుపు చేయబడుతోంది. లోటు బడ్జెటు విధానం ద్వారా యీ మొత్తంలో కొంత భాగాన్ని రాబడుతున్నారు. పల్లిక్ రంగానికీ, ప్రైవేటు రంగానికీ కూడా యింకా డబ్బు అవసరం. ఈ డబ్బును ద్రవ్యోల్బణం వాటిల్లని విధంగా సమకూర్చుకోవలసి ఉంటుంది. విదేశాలు మనకు పెట్టిన అప్పులు తీర్చాలన్నా, వచ్చే ప్రణాళికకు అవసరమయిన యంత్రాలను, పరికరాలను దిగుమతి చేసుకోవాలన్నా మనం విదేశీ మారక ద్రవ్యాన్ని ఇనుమిక్కిలిగా ఆర్జించుకోవలసిఉంటుంది. భవిష్యత్తు విషయమేమి అంటే ఇప్పటికన్న ఎక్కువ పనులు పరిమితంగా కొనసాగే మాట నిజం. కాని దీర్ఘకాలిక దృక్పథం అవలంబించి చూస్తే మనకి ప్రశ్నలు ద్యోతకం అవుతాయి ప్రజలు ఇప్పటికంటె ఎక్కువ కష్టపడి పనిచేసి, ఇతోధికంగా ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉందా? పన్నుపాటలు లేని సిబ్బందికి ఎంతవరకూ పని కల్పించగలం? వ్యయం సహాయాన్ని విదేశీ సహాయంతో తగు విధంగా సంయోజితం చేసి నిరంతరాయంగా పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించలేమా?

నిర్దుష్ట విజయాలు

మన ఆర్థిక వ్యవస్థ నిన్న ఒడిదుడుకులు లోనైనా గడిచిన 7,8 ఏళ్ళలో దేశం చాలా దూరం పురోగమించింది. తొలి ప్రణాళిక ప్రారంభమయినప్పుడు జాతీయాదాయంలో నూటికి సుమారు 5 వంతులు మాత్రమే పెట్టుబడి రూపంలో లభించేది, ఆ ప్రణాళిక ముగిసే నాటికి పెట్టుబడి నూటికి 7 వంతులు వరకు పెరిగింది.ఇప్పుడది నూటికి 11వంతులు అయింది. వ్యవసాయంలో ఉత్పాదకశక్తి క్రమగతిని అభివృద్ధి చెందుతూ వచ్చింది. సమాజ వికాసం, జాతీయ వికాస కార్యక్రమాలు, సర్వతోముఖ గ్రామాభివృద్ధికి సాధనాలుగా రూపొందాయి. పారిశ్రామికోత్పత్తి బాగా పెరిగింది. రవాణా, గనులు, విద్యుత్తు సాంఘిక సేవా సౌకర్యాలు ఈ విధంగాలలో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించబడింది. అయిదు పదేళ్ళనాటి కంటే పురోగమనానికి మన ఆర్థిక వ్యవస్థ ఇప్పుడెంతో అనుకూలంగా ఉంది.

వ్యవసాయోత్పత్తి తగినంతగా పెరగక పోవడం వల్లనే, ఆంతరంగిక సంపత్తి అభివృద్ధి కాలేదు చెమటోడ్చి కాయకష్టం చేయడానికీ, పొదుపు చేయడానికీ, సమూహ యింకా సమాయత్త కాలేదు

రానున్న 20, 25 ఏళ్ళను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికను రూపొందించవలసి ఉన్నది. ఈ దృష్ట్యా కొన్ని లక్ష్యాలు కూడా రూపొందించబడ్డాయి. 1973-74 నాటికి తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయడం, భూమి మీద ఆధారపడే వారిని తగ్గించడం; యంత్రసామగ్రుల ఉత్పత్తికి పారిశ్రామికీకరించడం, ఉద్యోగావకాశాలు పెంపొందించడం, సంపదను, ఆదాయాలను మరింత సమానంగా పంపిణీ చేయడం.

ముందుగా చేయవలసిందే ప్రణాళికలను గూడా ఈ లక్ష్యాలను పురస్కరించుకొని రూపొందించవలసి ఉంటుంది. ఈ లక్ష్యాలు సిద్ధించాలంటే, ప్రణాళికలు ఎలా ఎలా ఎంచవలసి ఉంటుంది తృతీయ ప్రణాళిక క్రింద

తృతీయ పంచవర్ష ప్రణాళిక

కొన్ని ప్రాథమిక విషయాలు

శ్రీ జె. జె. అంజారియా

(ఆర్థిక సలహాదారు, ప్లానింగ్ కమిషను)

రెండో ప్రణాళికలో మూడో సంవత్సరం పూర్తికావస్తోంది. మూడో ప్రణాళికను రూపొందించటానికి సన్నాహాలు ప్రారంభమయాయి. తృతీయ ప్రణాళిక స్వరూప స్వభావాలు ఎలా ఉండబోతున్నాయి? దానికింద ఎంత డబ్బు పెడతారు? అనే ప్రశ్నలు వినబడుతున్నాయి. వీటికి ఇదమిద్ధమైన సమాధానాలు చెప్పడం కష్టం. అయితే ప్రణాళికకు సంబంధించిన కొన్ని ప్రాథమిక విషయాలను మాత్రం మనం యీ సందర్భంలో పరిశీలించవచ్చును.

ద్వితీయ ప్రణాళికలో మరం గడించిన అనుభవాన్ని బట్టి తృతీయ ప్రణాళికపట్ల మన దృక్పథాన్ని రూపొందించుకోవలసి ఉంటుంది. రెండో ప్రణాళిక ప్రారంభమైన తర్వాత మన ఆర్థిక వ్యవస్థ కొన్ని ఒత్తిడులకు లోనైంది. ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్యానికి కటకట ఏర్పడింది. అయితే దీనిని బట్టి రెండో ప్రణాళిక మన తాహతుకు మించినదని, మూడో ప్రణాళికలో మనం ఆకాశానికి నిచ్చెనలు వేయకుండా లక్ష్యాలను కొంత తగ్గించుకుని మరింత తాపీగా పని చేయడం ముచిదని అనుకోవడం ఎంత వరకు సమంజసం అవుతుంది?

అంతరంగిక వనరుల దృష్ట్యానేమి, విదేశీ మారక ద్రవ్యం దృష్ట్యానేమి. ద్వితీయ ప్రణాళికలో అనుసరించిన మనం పాలా అవస్థ పడవలసి వచ్చిందనడంలో సందేహం లేదు. వస్తువుల భారం మోసుకున్న దాని కంటే చాలా ఎక్కువగా పెరిగారు. దీనికి తోడు భారీ ఎత్తున తరుగు బడ్జెట్లు ప్రవేశపెట్టవలసి వచ్చింది. ధరలు అరోజుకారోజు పెరుగుతూ వచ్చాయి. జీవన వ్యయం పెరగడంతో వేతనం, కూలి డబ్బులు పెంచవలసిందని అన్ని వైపుల నుంచి ఆందోళన బయలుదేరింది. చెల్లింపులు శేషం గూడా మొదట అనుకున్న దాని కంటె పెచ్చుగానే ఉంటోంది. దీనితో విదేశీ మారక ద్రవ్యపు నిల్వలు కనీస ప్రమాణానికి తగ్గిపోయాయి ద్వితీయ ప్రణాళిక పూర్తి అయేటప్పుడు 1311 కోట్ల రూపాయలు విదేశీ సహాయాన్ని మనం వినియోగించుకున్న వారం అవుతాము. అంటే తృతీయ ప్రణాళికలో ఈ ఋణాలను కొంతవరకు తగ్గించకపోతే కొంతవరకైనా మనం తీర్చవలసి ఉంటుంది. ఇతే ఇటువంటి చిక్కులు ఏ ప్రణాళికలోనైనా ఉంటాయి. యంత్రతంత్రసామగ్రి, పరికరాలూ దిగుమతి చేసుకోవలసిన దేశాలలో ఇవి మనవి.

అభివృద్ధి ప్రణాళికలకు

పాలసుగంధి చేయాలి

ఇది రక్త శుద్ధి చేయు మూలికలతో తయారు చేయబడింది. సర్వ మేహ పొడలు, కొరుకు పుండ్లు, కీళ్ళ నొప్పులు, లేబ, జిల, కీర్తించిన పాత సుఖ వ్యాధులు మొదలగు వాటిని నశింపజేయును. 20 తులములు (ప్లెయిన్) రు. 2/0 రక్తశుద్ధి చేయు శిష్ఠములు చేర్చబడినది. 20 తులములు రు. 3-4-0. పోస్టేజి అదనము

ఎన్.వి.శాస్త్రి అండ్ సన్స్
ముప్పవరం నెల్లూరు జిల్లా

ప్రపంచంలో ఎవ్వరని పిచ్చి వాడ్లగా ఉండనిస్తను

చికిత్స కయ్యే ఖర్చు సెలకు రు. 75/-
మెంటల్ ఆయిల్ కు రు 4/-

హకీమ్ మనోహర్ లాల్ మిశ్రా
పిచ్చి ఆసుపత్రి, చౌక్ మైదాన్ ఖాన్ చార్ మినార్, హైదరాబాద్.

బొంబాయి రాష్ట్ర విభజన సమస్య

సత్వర పరిష్కారం అవసరమని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

రాష్ట్రపతి ప్రసంగంపై నేడు లోక్ సభ జరిపిన చర్చలో బొంబాయి ద్విభాషా రాష్ట్రాన్ని విభజించాలని ప్రభుత్వ పరంగా ఆహార ధాన్యాల వ్యాపారం జరగాలనీ, అభివృద్ధి చెందుతున్న జాతీయ సంపదలో కార్మికులకు తగిన వాటా లభించాలనీ పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి ప్రసంగంపై బుధవారం నాడు లోక్ సభ చర్చ జరుపుతుంది.

బొంబాయి ద్విభాషా రాష్ట్రాన్ని విభజించాలని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ ఎస్. కె. గోరే (పి.ఎస్.పి) మహా గుజరాత్ పరిషత్ నాయకుడు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ గార్లు విజ్ఞప్తి చేశారు.

బొంబాయి సమస్యకు సంబంధించి పరిస్థితి విషయమై, పరిస్థితి విషమిస్తున్నదనీ, గుజరాత్ ప్రజలు, మహారాష్ట్రులు కూడా కోరుతున్నారనీ, వారికి ఓర్పు నశించి పోవటం లేదనీ శ్రీ డాంగే అన్నారు. గాంధేయ మార్గంలో కష్టాలను అనుభవించటం తప్పించి వీరి దక్కిన దేమీ లేదనీ, బొంబాయి విభజనకు వార్ల మెంట్ సభ్యులు కృషి చేయాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ 3 నిమిషాల సేపు పూర్తిగా బొంబాయి రాష్ట్ర విభజన ఆవశ్యకతను గూర్చి మాట్లాడారు బొంబాయి విభజన సమస్య వాతావరణాన్ని పూర్తిగా కలుషితం చేసినదని ఆయన అన్నారు. ఒక సభ్యుడి ప్రశ్నకు సమాధానమిస్తూ బొంబాయి నగర భవితవ్యాన్ని గూర్చి తర్వాత చర్చించుకోవచ్చుననీ, ముందుగా రాష్ట్ర విభజన జరగటం అవసరమనీ ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నాగార్జున సాగర్ ప్రాజెక్టు హాలియా బ్రాంచ్ కాలువకు శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం



ఘనకార్యవీరులకు పారిశ్రామిక మంత్రి శ్రీ వి.వి. రాజు బ్రూక్ బాండ్ కంపెనీ కార్మికులకు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

ఆంధ్ర దేశంలో ముఖ్య చేనేత కేంద్రాలు

(4 వ పేజీ తరువాయి)

ధోవతులు తయారౌతున్నవి

కడప జిల్లాలో 30,000 మగ్గాలున్నవి పుల్లంపేట, మాధవరం జమ్మలమడుగు. ప్రొద్దుటూరు యీ జిల్లాలోని ముఖ్య కేంద్రాలు. పుల్లంపేట, మాధవరంలలో నాణ్యమైన చీరలు తయారవుతున్నాయి. ఇవి ఆంధ్రదేశ మంతటా ప్రసిద్ధి పొందినవి. కడప కంబళ నేత ప్రసిద్ధి. ఈ జిల్లాలో కంబళ్ళ నేత విశిష్టమైన పరిక్రమగా రూపొందింది. ప్రొద్దుటూరు, మాధవరంలలో ప్రసిద్ధమైనన్నని రకపు వస్త్రాలతో పాటు నాణ్యమైన ముతక వస్త్రాలు కూడా తయారవుతున్నాయి.

గుంతకల్లు ఘనత

అనంతపురం జిల్లాలో 20 వేల మగ్గాలున్నవి. ధర్మవరం, కల్యాణ దుర్గం, యాడికి, ఉరవకొండ, తాడిపత్రి, హిందుపురం, పెదహాద్రుపాళ్ళ, యీ జిల్లాలోని ముఖ్య చేనేత కేంద్రాలు. ధర్మవరం నవనాగరికమైన సిల్కు చీరల ఉత్పత్తి కేంద్రం. ఈ సిల్కు చీరలు విరివిగా ఇతర రాష్ట్రాల కెగుమతి అవుతున్నవి. పెదహాద్రుపాళ్ళ, హిందుపురంలో వున్ని నేత కేంద్రాలు, హిందుపురం తాలూకాలో ఖద్దరు కూడా విరివిగా తయారగుచున్నది. ఈ జిల్లాలోని తక్కిన చేనేత కేంద్రాలలో విశేషంగా ముతకబరం కట్టులు తయారవుతున్నవి. భారత దేశములో కెల్ల మొట్ట మొదటి సహకార సూలు మిల్లు యీ జిల్లాలోని గుంతకల్లులో స్థాపించబడినది.

కర్నూలు జిల్లాలోని మగ్గాల సంఖ్య 20 వేలు, కోడుమూరు, గూడూరు, క్రొత్తపేట, కర్నూలు, పత్తికొండ, మద్దికర, వెలుదోడు, ఆత్మకూరు, నందవరం, బండ్యాత్మకూరు, నర్సిద్యాల, పత్తికండ్ల, గోనుపాడు, ఆదోని చేములు, పేడురిచెన్న, కొత్తపేట, నందివర్గం, నంద్యాల, ఎఱ్ఱగొండ పాలెం, జెస్తవారపుపేట, కోవెలకుంట్ల యీ జిల్లాలోని ప్రధాన చేనేత కేంద్రాలు.

కోవెలకుంట్ల, ఎఱ్ఱగుండ్లపాలెంలలో విశేషంగా ఖద్దరు తయారగుచున్నది. ఈ జిల్లా ముఖ్యంగా ముతక రకం చేనేత వస్త్రాల వుత్పత్తికి పేరుపొందినది. అఖిల భారత ప్రసిద్ధి పొందిన ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం యీ జిల్లాలోనిదే.

ఈ చేనేత క్షేత్రాలన్నీ, ఆంధ్రదేశ మంతటా పడుగు పేకలవలె అల్లుకొని వున్నవి. ఆంధ్ర దేశంలో 3 లక్షల మగ్గాలకుపైగా ఊరూర వ్యాపించి వున్నవి.

నగరంలో నేడు

చేనేత వారోత్సవ సందర్భంగా సరోజినీదేవిహాలులో సాయంత్రం 6-30 గంటలకు పంచభాషాకవి సమ్మేళనం. కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు అధ్యక్షత వహిస్తారు.

* * *

సాయంత్రం 5-30 గంటలకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర నిలయంలో శ్రీశ్రీ సాహిత్య సమాలోచనం. అధ్యక్షులు శ్రీ సంపత్ రాఘవాచార్య. ఉపన్యాసకులు శ్రీ అవధాని రామసుందర్, శ్రీ గోరాశాస్త్రి.

* * *

సాయంత్రం 6 గంటలకు చిక్కడపల్లి పబ్లిక్ హెల్త్ ఇన్స్టిట్యూట్ లో సాంఘిక విద్యా కార్యకర్తల శిక్షణ శిబిర ఆఖరు సమావేశం. ఆంధ్రప్రదేశ్ ఆ సంస్థ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షతవహించి, ఉత్తీర్ణులైన శిక్షణార్థులకు ప్రమాణ పత్రములను అందజేస్తారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్ గంజ్, హైదరాబాద్.

శనివారం 14-2-59

సన్న బియ్యం	68-0-0	76-0-0
" " కొ॥	52-0-0	62-0-0
దొడ్డు బియ్యం	52-0-0	58-0-0
బియ్యం అక్కుళ్లు	53-0-0	54-0-0
19 నెం. బియ్యం	54-0-0	56-0-0
తెల్ల జొన్నలు	39-0-0	42-0-0
చట్టి "	37-8-0	—
పచ్చ	34-8-0	37-0-0
పసుపు	66-0-0	68-0-0
కందులు	68-8-0	74-2-0
ఎర్రకందులు చి॥	63-0-0	66-5-0
పెసలు	58-0-0	62-0-0
మినుములు	55-0-0	58-4-0
శనగలు	68-0-0	68-5-0
ఉలవలు	36-0-0	34-12-0
తెల్లము	46-8-0	54-0-0
మిర్చి	140-0-0	185-0-0
చింతపండు	72-0-0	75-0-0
ఉల్లిగడ్డ	15-0-0	22-4-0
గోధుమలు	83-0-0	85-0-0
ఎర్రగోధుమలు	72-0-0	75-0-0
పక్క "	78-4 0	—
కుసుమలు	45-0-0	52-8-0
నువ్వులు	85-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	61-0-0	61-8-0
ఇలాతిపలుకు పె॥	87-0-0	88-0-0
ఆముదాలు	60-9-0	—
పత్తిగింజలు	39-0-0	40-0-0
నూనె 12 సే॥	16-0-0	—
కందిపప్పు పె॥	90-0-0	93-0-0
కందిపప్పు చి॥	86-0-0	87-0-0
మినపపప్పు	76-0-0	80-0-0
పెసరపప్పు	85-0-0	90-0-0
శనగపప్పు	84-0-0	—
సిరశనగపప్పు	88-0-0	89-0-0
లంకపప్పు	78-0-0	—
ధనియాలు	86-4-0	104-0-0

వెండి, బంగారం

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

తెలాపు బంగారం	117-25
కిసాన్ మార్క్ బిల్లలు	117-50
వెండి తు॥ 100 కి	196-00
వెండి తు॥ 1 కి	1-97
నవరత్న	74-00

రష్యన్ మహాకవి పుష్కిన్

(2వ పేజీ తరువాయి)

తిరిగిమీకు సహోదరులే
అందింతురు ఖడ్గమ్ములు."

1826 లో పుష్కిన్ ప్రవాసం నుండి తిరిగి వచ్చారు. పోలీసు నిఘా వల్ల విషం దుర్భరంగా తయారయినప్పటికీ పుష్కిన్ కవితా శక్తి సంపూర్ణ వికాసాన్ని పొందింది.

ఉత్కృష్ట రచన "యూజినీ ఓనిగిన్"

1830 లో ఆయన్ కావ్యాన్ని పూర్తి చేశారు. వి. బెలిన్స్కీ అన్నట్లుగా "యూజినీ ఓనిగిన్" కావ్యం ఒక "రష్యన్ జీవిత విజ్ఞానం సర్వస్వం" ఇందులో పుష్కిన్ రష్యన్ జీవితాన్ని అనేకకోణాలనుండి వీక్షించి, ఆ కాలపు, అభ్యుదయ కాముక యువతీ యువకులను చిత్రించారు. శ్రీమంతుల జీవితాన్ని, మర్యాదలను వ్యంగ్య ధోరణిలో చెప్పేరు. ఈ కావ్యం రష్యన్ సాహిత్య చరిత్రలో ఒక ప్రధానఘట్టం. ఎందుకంటే అది వాస్తవిక నవలా సాహిత్య స్వర్ణయుగానికి నాంది. తుర్గెనీవ్, గోంచరోవ్, తర్జినీవ్, టాల్‌స్టాయ్ తదితర మహా రచయిత లీయుగానికి కర్తలు.

అదే దశలో పుష్కిన్ అనేకవచనాలు కథలు వ్రాశారు. 1 వ పీటర్ వ్యక్తిత్వం గురించి, చాలగురించీ ఆయన రెండు పద్యకావ్యాలు రచించారు. వీటిలో "కంచుగుర్రపురౌతు" అనే పద్యం ఆయన ఉత్తమ రచనలలో ఒకటి. ఆయన "చిన్న" విషాదాంత నాటకాలు కూడా వ్రాశారు. వాటిలో "ది స్టోన్ గెస్టు" "మొజర్త్, సేలిఏరీ" అనేవి ఆయనకు నాటక కర్తగా ప్రపంచ ఖ్యాతిని గడించి పెట్టాయి. సరళమైనట్టి, శక్తివంతమైనట్టి శైలిలో ఆయన అనేక చిన్న నవలలు కూడా వ్రాశారు. వాటిలో సాంఘిక విమర్శనాత్మక నవల "డుబ్రోవ్‌స్కీ", "ఇస్పేటు రాణి", "కెప్టెన్ కుమార్తె" మొదలైనవి వున్నాయి. ఈయన గద్యం రష్యన్ సాహిత్యం వాస్తవికతా రీతులలో ప్రజాసామాన్యానికి సన్నిహితంగా వుండేటట్లు రూపొందటానికి తోడ్పడింది. "వాటిని ప్రతి రచయితా చదవాలి, మళ్ళీ మళ్ళీ చదవాలి" అని పుష్కిన్ నవలలగూర్చి వ్రాశారు లియో టాల్‌స్టాయ్.

పుష్కిన్ అనేక సాహిత్య విమర్శక వ్యాసాలు, తదితర వ్యాసాలు, చారిత్రిక పరిశోధక రచనలుకూడా చేశారు. చనిపోవడానికి కొద్ది కాలం ముందు "సమకాలీనం" అనే పత్రికను ఆయనలకు చెందిన అభ్యుదయ శీలురైన వ్రాయసకాండ్రు ప్రారంభించారు. అది రష్యన్ పత్రికా హృదయాలలో నిలిచివుంటుంది.

సంక్షిప్త వార్తలు

పారిస్, ఫిబ్రవరి 13

జర్మనీ విషయమై రష్యా చేసిన ప్రతిపాదనకు పశ్చిమ రాజ్యాలు తయారు చేసిన సమాధానాలను "నాటో" శాశ్వత మండలి ఆమోదించినది.

o o o

కార్వార్, ఫిబ్రవరి 13

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జట్టి బంగడి గ్రామంనుంచి కార్వార్ కు వస్తూవుండగా, సంయుక్త మహారాష్ట్ర సమితికి అనుకూలంగా నినాదాలు చేస్తూ కొందరు శ్రీ జట్టి జీప్ పైరాళ్ళు దువ్వి, నల్లజండాలను ప్రదర్శించారు.

o o o

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

భారత సుప్రీం కోర్టు అధికారాన్ని జమ్ము, కాశ్మీర్ ప్రాంతాలకు పూర్తిగా వర్తింపజేయాలని జమ్ము, కాశ్మీర్ ప్రజాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ప్రేమ్ నాథ్ డోగ్రా నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ఉద్ఘాటించారు.

o o o

న్యూయార్కు, ఫిబ్రవరి 13

అమెరికాలో నాలుగు వారాలపాటు పర్యటించటానికిగాను బ్రిటన్ మాజీ ప్రధాని ఎరల్ అట్లీ నేడిక్కడకు విమానంలో వచ్చారు.

రచనపై గొప్ప ప్రభావం చూపింది.

విషాదాంతం

తన సృజనాత్మక శక్తులూ, నూతన భావాలు ఉచ్ఛదశలో వున్నప్పుడు పుష్కిన్ జీవితం విషాదాంత కావ్యంలా ముగిసింది. రష్యన్ దర్బారులోని కుతంత్రాల ఫలితంగా ఆయన, రష్యన్ సైన్యంలో పని చేస్తున్న డాంటేస్ అనే ఒక ఫ్రెంచి ఉద్యోగితో కత్తియుద్ధం చేయవలసివచ్చింది. ఈ యుద్ధంలో ఆయన తీవ్రంగా గాయపడి, 1837 ఫిబ్రవరి 10 వతేదీన చనిపోయారు పుష్కిన్ అకాల మరణానికి రష్యా అంతా దుఃఖించింది. వేలాదిప్రజలు యీ మహాకవికి శ్రద్ధాంజలి ఘటించారు.

చిరస్మరణీయుడు

పుష్కిన్ మహాత్తర ప్రతిభా సంపన్నుడేకాదు, మానవతా వాదికూడా. స్వాతంత్ర్యంకోసం, విద్యావిజ్ఞానాల వ్యాప్తికోసం, సాంఘిక న్యాయంకోసం పోరాడిన యోధుడాయన. ప్రపంచ సంస్కృతిపై ఆయనపేరు శాశ్వతంగా ముద్రితమైవున్నది. ఈ మహాపురుషుని పేరు ప్రజాస్వామిక శక్తుల ఐక్యతకు ప్రాతిపదికగా, ధృవతారలా, దేశదేశాలకు చెందిన అభ్యుదయ శీలురైన వ్రాయసకాండ్రు అనుసరిస్తారు.

నేడే చూడండి! నేడే చూడండి!!
నవకేతన్ వారి
కాలాపాని

దేవ ఆనంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, సప్రూ, ముక్రీ, ఆగా
సంగీతం ఎస్. డి. బర్మన్ దర్శకత్వం రాజ్ ఖోస్లా పాటలు మజరూహ్
రాయల్ హైదరాబాద్ లిబర్టీ హైదరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
(Trupix) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!
ఎమ్. ఎ. వి పిక్చర్స్ సమర్పించు
సంపూర్ణ రామాయణం
(తెలుగు)

తారాగణం:- పద్మిని, ఎస్. టి రామారావు, శివాజీగణేశన్, జి. వరలక్ష్మి, ఎమ్. ఎన్. రాజమ్, నాగయ్య, కన్నాంబ, సంధ్య
దీపక్ మహల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్
(Trupix) ఆటల సమయాలు: 3-00, 5-30, 9-15 — చక్రియా రిలీజ్ —

వినోదం

మం॥ వారము, ఫిబ్రవరి 16, 1959

హైదరాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

6-30 సుప్రభాతం 6-35 వార్తా సమీక్ష వరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతము 7-45 సంగీత కచేరి 8-00 ఆంధ్ర మరియు వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీతపాఠము 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 మీడియం కిలయవిద్యార్థులకు 1-00 కార్మికుల కార్యక్రమం 1-20 రాగ్ సంగీత్ 1-50 తెలుగులో వార్తలు 2-00 వయోలిన్ : నిలయ విద్యార్థులకు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాద్య సంగీత్ 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రేలే) 3-30 విరామ సంగీతము 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 హిందీలో కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 రూపకము (ఉర్దూ) 7-30 "విశ్వ విద్యాలయాలకు" మనదేశములో ఉన్నత సాంకేతికశాస్త్రాభివృద్ధి: సాంకేతిక శాస్త్ర ప్రయోజనము 7-45 శ్రీనివాసవిలాసం తాళ్ళపాకవారి రచనల నాధారముగ గొనిరచించిన సంగీత నాటిక రచన: వేటూరి ఆనందమూర్తి సంగీత రచన: మంచాల జగన్నాథరావు నిర్వహణ. వి. పురుషోత్తం 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు, 9-20 హిందూస్థానీ గాత్ర సంగీతం, 10-30 ప్రసారసమాప్తి

5 వ సంయుక్త వారం!

శ్రీ వెంకటేశ్వర వారి
సతీ సుకన్య
సంగీత రూపకాలు. A MAHESHWARI Release

నటీనటులు: కృష్ణకుమారి, అమర్ నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం, అమ్మాజీ
రీగల్ హైదరాబాద్
ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30
—మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్,
(Tru ix)

బి
మ॥ 6-30 హైదరాబాద్ ఎ వత్తు, 8-45 ప్రసార సమాప్తి.
మ॥ 12-0 హైదరాబాద్ ఎ వత్తు, 2-10 (మిగతా 6వ పేజీలో)

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

: —ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు:—
సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్,
విజయవాడ—సికిందరాబాద్

జయప్రదంగా
4వ సంయుక్త వారం
నడుస్తూంది!
వినోదంలో ఈ చిత్రానికి సాటి పేరేచిత్రం లేదనిపించుకుంటున్నది
విజయ ప్రొడక్షన్స్ వారి
అప్పు చేసి పప్పు కూడు

ఎన్.టి. రామారావు, జమున, జగ్గయ్య, సావిత్రి, రంగారావు, సి. ఎస్. ఆర్ రేలంగి, గిరిజ, సూర్యకాంతం
ఇ.వి.సరోజ డాన్సు గేవాకలర్ లో
సంగీతం: రాజేశ్వరరావు
దర్శకత్వం: ప్రసాద్
సాగర్ హైదరాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30
ప్యారడైజ్ సికిందరాబాద్
ఆటలు: 2-30, 6-15, 9-45
మార్కండేయ వరంగల్
విజయరిలీజ్
(TRUPIX)

9వ దిగ్విజయ వారం!
ప్లాజా (PLAZA) సికిందరాబాద్ ఫోన్: 6555
సెసిల్ బి. డీమిల్లీ సమర్పించు
ది టెన్ కమాండ్ మెంట్స్
"THE TEN COMMANDMENTS"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి వహించిన సంస్థలవద్ద నుండి సీలు వేయబడిన టెండర్లు నిజామాబాదులో ఇండస్ట్రియల్ ట్రేనింగ్ ఇన్స్టిట్యూట్ బంగళా కట్టడముకొరకు కోరబడుచున్నవి. టెండర్లు 2-3-1959 సాయంత్రము 3-00 గంటలవరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానంగా గల మెడక్ సర్కిల్ పి డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజినీరుగారికే స్వీకరించబడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ నెం॥	వివరములు	
1.	కంట్రాక్ట్ పద్ధతి	పూర్తి కంట్రాక్ట్
2.	బయానా ధనం మొత్తం	రూ. 5,000/-
3.	అగ్రిమెంటు బాండు వ్రాయ సమయములో జల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	రూ. 5,000/-
4.	పని పూర్తిచేయవలసిన కాలపరిమితి	18 నెలలు

ప్లానులు, స్పెసిఫికేషన్లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయములో 16-2-59 నుండి 28-2-59 వరకు ప్రతి ఒక సెట్టు ధర అమ్మకము పన్నుతో సహా రూ. 15-30 రొక్కంగా చెల్లించి ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం 11-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటలవరకు పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.,
మెడక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్.

విజయవాడలో శ్రీ కృష్ణమీనన్‌కు ఘన సన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 13

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు విజయవాడ పట్టణ యువజన కాంగ్రెస్‌వారు ఈ నెల 7 వ తేదీన సన్మానం చేశారు.

సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ మీనన్ ఇలా అన్నారు:

"అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆదేశాన్ని అనుసరించి యీ పట్టణంలో యువజన కాంగ్రెస్ సంఘంవారు ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించటానికి ఎంతో సంతోషిస్తున్నాను. యువజన సమ్మేళనం దేశరక్షణలో ఒక ముఖ్యాంగం. యువజనులంతా దేశీయ పరిస్థితులను అవగాహన చేసుకొని, ప్రజలకు నచ్చచెప్పి, దేశీయ కార్యక్రమాలకు బాధ్యత వహించేటట్లు చేయవలసి ఉన్నది. దేశంలో ప్రతి అంగుళం భూమి బాగు చేసుకొనేటట్లు, రక్షించుకొనేటట్లు యువజనులు పాటు పడాలి. దేశం గురించి ప్రతి యువకుడు దేనికైనా త్యాగం చెయ్యడానికి సిద్ధపడాలి. ఇదే నిజమైన భక్తి. ప్రజలు చైతన్యవంతంగా పురోగమించాలంటే ఐకమత్యం, స్వార్థరాహిత్యం, ఉత్సాహం కావాలి. ప్రజలెంత ఐకమత్యంగా వుంటే దేశంలో శాంతి అంతస్థిరంగా కనబడుతుంది. ఈపట్టణంలో పలు పరిశ్రమలకు, వ్యాపారాలకు సంబంధించిన సంస్థలను, ఈ యువజన కాంగ్రెస్‌వారు సమీకరించటం అభ్యుదయానికి ఒక నిదర్శనం అనకతప్పదు."

సన్మానసభ విజయవాడ లక్ష్మీటాకీస్ హాలులో అఖిలభారత కౌన్సిల్ మెంబర్ శ్రీ జె. రాధాకృష్ణరెడ్డిగారి అధ్యక్షతను ఏర్పాటుచేయబడింది. పట్టణ యువజన కాంగ్రెస్ తరఫున 200 మంది వివిధ వర్తక, విద్యార్థి, సాంస్కృతిక, కార్మిక సంఘములు మంత్రిగారికి తమసంఘముల తరఫున పూలమాలలు సమర్పించారు. పట్టణ యువజనకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వాండ్రాశి పోతన్నగారు మంత్రిగారిని ఖద్దరు దుశాలములతో సత్కరించారు. కార్యదర్శి శ్రీ బుద్ధా రాములు గారు వివిధ సంఘ ప్రతినిధులను పరిచయం చేశారు. ఉపాధ్యక్షులు శ్రీ యిమ్మటూరి కోటేశ్వరరావుగారు సన్మాన పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జనార్దనరెడ్డి, దక్షిణ భారత జోనల్ యువజన కాంగ్రెస్ ఆర్గనైజర్ శ్రీ కె. వెంకట్రామరెడ్డి, శ్రీ మిద్దె రామకృష్ణారావు, శ్రీ [illegible] కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎ రాజా, శ్రీమతి కె. అచ్చమాంబ, జిల్లా కలెక్టర్ శ్రీ వి. సి. గంగోపాధ్యాయ, జిల్లా పోలీసు అధికారి శ్రీ బాలాజీ, మొదలియార్, మున్సిపల్ కమిషనర్ పురప్రముఖులు సభలో పాల్గొన్నారు

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం

1890 భారత రైల్వేలచట్టం 9 లోని 55,56 సెక్షన్ల ప్రకారం, మామూలు సామగ్రి, ఎలక్ట్రికల్ సామగ్రి, ఆటల వస్తువులు, మందులు తదితర చిల్లర సామాన్లవంటివాటిని గలిగి క్లెయిము చేయబడని, డెలివరు చేయబడని సామగ్రి సికింద్రాబాద్ పార్శిల్ ఆఫీసులో 1959 ఫిబ్రవరి 28 వ తేదీ శనివారంనాడు ఉదయం 10 గంటలకు వేలంలో అమ్మబడును.

డబ్బు చెల్లించడానికి షరతులు: అక్కడి కక్కడే రొక్కాన్ని చెల్లించాలి. అధిక విలువలుగల సోట్లు తీసుకొనబడవు.

వేలం వేయబడే వస్తువుల నాణ్యత, పరిమాణం, వర్ణనలకు సంబంధించి రైల్వేవారికి ఎట్టిబాధ్యతలేదు. అంతేగాక వేలంవేయడానికి నిర్దేశించబడినవాటిని వేలం వేయకుండా నిలిపి వేయడానికి సర్వాధికారాలు రైల్వే అధికార్లకు గలవు. పూర్తి వివరాలను సికింద్రాబాదు రైల్వే స్టేషన్ హెడ్ పార్సిల్ క్లర్కు నుంచి తెప్పించుకొనవచ్చును. వస్తువులను శుక్రవారం ఫిబ్రవరి 27 వ తేదీన పగలు 11 నుంచి 5 గంటల మధ్య చూచుకొనవచ్చును.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం యింకా బియ్యం కొంటూనే ఉన్నారు. కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం గనుక రాష్ట్రంలో వల బియ్యం సేకరణ మొదలుపెడితే కేంద్ర ప్రభుత్వానికి మిన్నీ అభ్యంతరం లేదు అని ఆహార మంత్రిత్వశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. యం. థామస్ ఈ నెల 12 వ తేదీన రాజ్యసభలో శ్రీమతి యశోధా రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

రాష్ట్రాలలో ఆహార ధాన్యాల మిగులు ఎంతగా ఉంటుందో అంచనాలు తెలుసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాల మీదనే ఆధారపడి వుంటారనీ, అందుచేత సర్వసామాన్యంగా అంచనాల విషయంలో భేదాభిప్రాయాలు రావడం అంటూ జరగదని కూడా శ్రీ థామస్ చెప్పారు.

గోధుమ దిగుమతి

1958 ఏప్రిల్ 1 లగాయితు డిసెంబరు 31 వ తేదీవరకూ మొత్తం 1924 అడుల టన్నుల గోధుమ దిగుమతయిందని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి రాజ్యసభలో శ్రీ జె. హెచ్. జోషి అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబు చెప్పారు.

దేశంలో వివిధ రాష్ట్రాలకు ఎంత గోధుమ పంపారని అడిగిన ప్రశ్నకు క్రింద పేర్కొన్న రాష్ట్రాలకు, క్రింద పేర్కొన్న విధంగా 2,293.4 వేల టన్నుల గోధుమ పంపిణీ చేశారని మంత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ 23.1, అండమాన్, నికోబార్ దీవులు 0.3; అస్సాం 55.7; బీహారు 623.0; బొంబాయి 334.4; ఢిల్లీ 19.9; హిమాచల్ ప్రదేశ్ 1.8; జమ్ము-కాశ్మీర్ 4.6; కేరళ 3.7; మధ్యప్రదేశ్ 87.3, మద్రాసు 11.6; మైసూరు 28.6; ఒరిస్సా 12.0; పంజాబు 11.7; రాజస్థాన్ 47.5; త్రిపురా 3.2; ఉత్తరప్రదేశ్ 407.6; పశ్చిమ బెంగాలు 527.0.

91 మంది ప్రభుత్వోద్యోగులకు శిక్ష

దేశీయాంగ మంత్రిత్వశాఖ తాలూకు ప్రత్యేక పోలీసుశాఖ జరిపిన దర్యాప్తు ఫలితంగా, నిరుడు 11 మంది గెజిటెడ్ ఆఫీసర్లతోసహా 91 మంది ప్రభుత్వోద్యోగులను అవినీతి నేరాలపై ఉద్యోగంలోంచి తొలగించారు. ఇతర విధాలుగా శిక్షపొందిన ఆఫీసర్లసంఖ్య 265.

వివిధరకాల అవినీతి కేసులను మొత్తం ఎనిమిది వందల పదకొండింటిని 1958వ సంవత్సరంలో పట్టుకున్నారు. వాటిలో 171 కేసులను న్యాయస్థానాలలో విచారించారు. 335 కేసులను ప్రభుత్వ శాఖలద్వారా విచారించారు.

దేశీయాంగ మంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ యీవాళ లోక్‌సభలో పండిట్ జె. పి. జ్యోతిషీ అడిగినప్రశ్నకుసమాధానంగా పై విషయం తెలియజేశారు.

ఉపాధ్యాయుల నియామకం

శ్రీ రాంశేంద్ర సింగ్, శ్రీ రామకిషన్, యీ ఇద్దరు సభ్యులున్నూ ఉపాధ్యాయ వృత్తిలో మేధావులైన యువకుల్ని ప్రవేశింపజేసేందుకు వీలుగా కొన్ని ఆకర్షణీయమైన సేవాషరతులు ఆ వృత్తిలో ప్రభుత్వం కల్పించారా అని అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి సభలో ఒక ప్రకటన జేశారు. అందులో విశేషాలివి:

"అన్ని దశల్లోనూకూడా ఉపాధ్యాయుల నియామకం ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలకి సంబంధించినది. కాని భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇతర సహాయాలతో బాటు యీ క్రింది పథకాలకు గాను ఆర్థిక సహాయం యిస్తున్నారు. ఇందువల్ల మేధావులైన యువకులు ఉపాధ్యాయులుగా జేరడానికి ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నారు.

1. బాలికల విద్య విస్తరణ, ఆశ్రమటీచర్ల ట్రెయినింగుకు, రాష్ట్రాలకి కేంద్రం సహాయం చేస్తుంది. శిక్షణ పొందే అభ్యర్థులకీ, విద్యార్థినులకూ, యీ విద్యార్థినులు కనీసం అయిదు సంవత్సరాల వరకూఅయినా ఉపాధ్యాయులుగా ఉంటామని హామీ యివ్వాలి. స్కాలర్‌షిప్పులు, స్టయిఫండుల మంజూరీ సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు సమకూరుస్తాయి.

2. ఉపాధ్యాయుల జీతాలు నేర్పుగా పెంచడానికి రాష్ట్రాలకు కేంద్ర సహాయం. ఈ విషయంలో రాష్ట్రాలకయ్యే ఖర్చులో నూరింట నలభై అదనపు ఖర్చులో కేంద్రంభరిస్తారు.

3. విశ్వవిద్యాలయ అధ్యాపకులకూ అనుబంధ కళాశాలల్లో ఉపాధ్యాయులకూ జీతాల నేర్పుగా మెరుగు పర్చడానికి విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ ఒకపథకాన్ని ఆమోదించారు.

పెన్సిలిన్ వాడకం

భారత దేశంలో పాలీనా దాదాపు యాభై అయిదు మిలియన్ల మెగా యూనిట్ల పెన్సిలిన్‌ను వాడుక చేస్తున్నారని కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ రాజ్యసభలో శ్రీ జె. హెచ్. జోషి అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారం

ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్న నిర్ణయం సాధక బాధకాలను పరిశీలించి ఒక ప్రణాళికను రూపొందించడానికి అధికారులతో కూడిన పరిశీలక బృందాన్ని నియమించారు. ఆ బృందం నివేదికను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపి వాటి అభిప్రాయాలను తెలియజేయవలసిందని కోరారు. ఆనివేదిక పైకొన్ని రాష్ట్రాలు యింకా జవాబులు పంపవలసి వుంది. ఈలోగా ప్రణాళికా సమితి యీనివేదికను పరిశీలిస్తున్నారు.

రాజ్యసభలో ముగ్గురు సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. యం. థామస్ పై సమాధానం యిచ్చారు.

జుమ్మా మసీదుకు మరమ్మతు

జుమ్మా మసీదు మరమ్మతులలో అయిదింట నాలుగు వంతుల పని 1959 జనవరి నెలాఖరునాటికి పూర్తి అయిందని కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఉపమంత్రి డాక్టర్ ఎమ్. ఎమ్. దాస్ లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ, శ్రీ భక్తదర్శన్‌లు అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

1959 జనవరి నెలాఖరుకు మరమ్మతుల క్రింద 92,361 రూపాయలు ఖర్చు యిందనీ, ఇందుకు అంచనా వేసిన మొత్తం ఖర్చు రు. 1,13,800 అనీ కూడా డాక్టర్ దాస్ తెలియజేశారు.

ఆర్థిక గణాంక శాఖలు

యునియన్ పబ్లిక్ సర్వీసు కమిషను తోసంప్రదించి, వివరాలను నికరపరచడంలోనే, భారత ఆర్థిక శాఖనూ, భారత గణాంక శాఖనూ యేర్పాటు చేస్తారు.

లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు సమాధానంగా దేశీయాంగ మంత్రిత్వ శాఖా మంత్రి, శ్రీ బి. ఎన్. దాతార్ పై విషయం తెలియ జేశారు.

రాష్ట్రాల వైఖరి దృష్ట్యా, అఖిల భారత విద్యా శాఖను స్థాపించే విషయాన్ని ఆలోచించవసరం వున్నట్లు కనిపించడం లేదని, దేశీయాంగ మంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ యీ వాళ లోక్‌సభలో మరో ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు.

దేశంలో డీసెల్, ఎలెక్ట్రిక్ ఇంజన్ల తయారీ

దేశంలో డీసెల్, ఎలెక్ట్రిక్ లోకోమోటివ్‌లను తయారుచేయాలనే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, రైల్వేల ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షాబాన్ ఈ నెల 11 వ తేదీన శ్రీయుతులు నారాయణ్ దాస్, ఎస్. కేశవం ప్రశ్నకు జవాబిచ్చారు. అదే ప్రశ్నలోని మరో భాగానికి జవాబిస్తూ, ఇదివరకే యిచ్చిన ఆర్డర్లుకాక, ద్వితీయ ప్రణాళిక మిగతా కాలానికి సుమారు 25 బ్రాడ్ గేజి మెయిన్‌లైను డీసెల్ ఇంజన్లు 63 బ్రాడ్ గేజి డీసెల్ షంటర్లు అవసరం అవుతాయనీ, ద్వితీయ ప్రణాళికలో పూర్తికాగల ఏ. సి. విద్యుద్దీకరణ పథకాలుగాను, 15 ఎలెక్ట్రిక్ లోకోమోటివ్‌లు అవసరం కాగలవని మదింపు చేయబడిందనీ అన్నారు. ఇంతవరకు 110 లోకోలకు ఆర్డర్లు యివ్వడం అయిందనీ, ద్వితీయ ప్రణాళికా కాలంలో కేంద్ర రైల్వేకు 1500 వోల్టుల డి. సి లోకోలు ఏడు అవసరం అవుతాయనీ ఆయన చెప్పారు.

దండకారణ్యంలో పంజాబీలకు పునరావాసం

పంజాబుకు చెందిన ప్రజలకు దండకారణ్య ప్రాంతంలో ఆవాసం కల్పించాలనే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం పునరావాస మంత్రిత్వ శాఖ వారి పరిశీలనలో లేదని, పునరావాస మంత్రిత్వశాఖ ఉపమంత్రి శ్రీ వి. ఎన్. నాస్కర్ రాజ్యసభలో శ్రీ జె. సి. చటర్జీ ప్రశ్నకు లిఖితంగా సమాధాన మిచ్చారు.

తూర్పు పాకిస్తాన్ నిర్వాసుల అవసరాలకు పోను దండకారణ్యంలో ఇంకా ఎంత విస్తీర్ణం అదనంగా మిగులుతుందని ప్రశ్నించగా, ప్రస్తుతం యీ విషయమై ఏమీ చెప్పడానికి వీలు లేదని ఆయన అన్నారు.

తూర్పు, ఉత్తరప్రదేశ్ వంటి జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుండి దండకారణ్యానికి ప్రజలను తరలించే ప్రతిపాదన ఏమైనా పరిశీలనలో ఉందా అని ప్రశ్నించగా తూర్పు పాకిస్తాన్ నిర్వాసులకు యీ విషయంలో ప్రాధాన్యం యివ్వబడునుందనీ, వారికక్కడ ఆవాసం కల్పించిన తర్వాతనే యీ విషయాన్ని పరిశీలించ వలసి ఉంటుం ఆయన చెప్పారు.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press Mukarramjahi Road Hyderabad, Editor: K. S. Subrahmanyam.

నాగార్జున సాగర్ కుడి కాల్వపని కార్మికుల సమ్మె

హైదరాబాదు, ఫిబ్రవరి 13

సోషలిస్టుల ఆధిపత్యంలోగల కార్మిక సంఘం ఆదేశానుసారం నిన్నటి నుండి ఉదయంనుంచి నాగార్జునసాగర్ కుడి కాల్వపని పరిశీలిస్తున్న 13 వేల మంది కార్మికులు సమ్మె ప్రారంభించారు.

సంవత్సరానికి మూడు నెలలు సెలవివ్వాలనీ, జీతభత్యాలను పెంచాలనీ కార్మికులు కోరుతున్నారు

ఐ. ఎన్. టి. యు. సి., ఎ. పి. టి. యు. సి. కార్మికులు వీరితో కలవకుండా యథాప్రకారం పనిచేస్తున్నారు. డామ్ వద్ద పనికి భంగం కలగలేదు.

సరిహద్దు వివాదం

మైసూర్ ప్రభుత్వ వైఖరి మారబోదట

హుబ్లీ, ఫిబ్రవరి 13

బొంబాయి, మైసూరు సరిహద్దు విషయంలో మైసూర్ ప్రభుత్వం అనుసరిస్తూ వస్తున్న వైఖరిలో మార్పు ఏమీ లేదని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వి. డి. జట్టీ నేడిక్కడ అన్నారు.

ఉభయ రాష్ట్రాలు చిన్నచిన్న సరిహద్దు సర్దుబాట్లుజరగటానికి అభ్యంతరం లేదు కాని, బెల్గామ్ ఫసక్తి తేవటానికి మైసూర్ ప్రభుత్వం సమ్మతించజాలదని శ్రీ జట్టీ అన్నారు.

ఆకాశవాణి

(5 వ పేజీ తరువాయి)

లలిత్ సంగీత్, 2-20 విండమూరి వరదరాజ అయ్యంగార్, 2-50 హైదరాబాద్ ఎ వరె, 4-15 ప్రసార సమాప్తి

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం: రథసప్తమి (రూపకం), 7-30 హైదరాబాద్ ఎ వరె, 9-15 లలిత్ సంగీత్, 9-30 లీలామాధవం సంగీత నాటిక, (విజయవాడనుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 హిందూస్తానీ గాత్ర సంగీతం (హైదరాబాదు నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి 12-30 లలిత సంగీతం 1-00 కార్మికుల కార్యక్రమం లలిత సంగీతం, ఏమిటి సమాచారం? వార్తలు 1-30 డి. కె. పట్టమ్మాళ్ (రికార్డులు) 1-50 తెలుగులోవార్తలు 2-00 ప్రసార సమాప్తి 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 శ్రోతలు కోరిన పాటలు 3-45 ఉన్నతపాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 "విశ్వవిద్యాలయాలకు" (హైదరాబాద్ నుండి రిలే) 7-45 శ్రీనివాస విల్వాసం సంగీత నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 లీలామాధవం నారాయణతీర్థుల కృష్ణలీలా తరంగిణి నాధారముగా గొని రచించిన సంగీత నాటిక, నిర్వహణ: "రంజని" 10-30 ప్రసార సమాప్తి (స్టూడియో రికార్డింగ్)

ఉస్మానియా కార్మికులకు అదనపు కరువు భత్యం మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 14

1957 లో సమ్మె చేసిన 44 రోజులకు కార్మికుల జీతంఇవ్వటానికి ఉస్మానియా విశ్వ విద్యాలయం అధికారులు అంగీకరించారు

ఇంతేగాక, కార్మికులకు అదనంగా ఆరు రూపాయలు కరువు భత్యాన్ని కూడా మంజూరు చేసారు.

కార్మికులు కోరిన పై రెండింటిని యూనివర్శిటీ ఎకాడమిక్ కౌన్సిల్ ఇటీవల సమావేశమై ఆమోదించినది.

భూమి తనఖా బ్యాంకుల ప్రాముఖ్యం

(1వ పేజీ తరువాయి)

దయకరమైన విధానాలు అవలంబించాలి. వడ్డీరేటు కూడా చాలా ముఖ్యమైనది. వడ్డీరేటు హెచ్చుగా ఉన్నట్టయితే వ్యవసాయదారుడు లాభంపొందజాలడు.

"మరొక ప్రధాన సమస్య కమతాల గరిష్ఠ పరిమితిని నిర్ణయించే విషయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చి పెట్టిన అనిశ్చిత పరిస్థితి. సహకార వ్యవసాయానికి సంబంధించిన ప్రతిపాదన కూడా ఇలాటిదే. ఈ ప్రతిపాదనలు స్పష్టంగా బయటపడినప్పుడు వ్యవసాయోత్పత్తులను హెచ్చించటానికి తగిన వాతావరణం ఏర్పడగలదని ఆశించవచ్చు. గరిష్ఠ పరిమితి నిర్ణయం, తదితర సంస్కరణల మూలంగా భూమి తనఖా బ్యాంకులు దెబ్బతినవని ఆశిస్తున్నాను."

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆహ్వానోపన్యాసం

ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికమంత్రి, హైదరాబాద్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ ఆహ్వానోపన్యాసంలో భారత దేశంలాటి వ్యవసాయ దేశంలో ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు విజయవంతం కావాలంటే ముందు ఆహారోత్పత్తి విషయంలో స్వయం సమృద్ధిని సాధించటం అవసరమని అన్నారు.

అధికాహారోత్పత్తిని సాధించాలంటే వ్యవసాయంలో పెట్టుబడి పెట్టటానికి, ధాన్యం నిల్వచేసుకొనే టందుకు గిడ్డంగుల కోసం, యంత్రాలు కొనుక్కోటానికి, ధాన్యాన్ని మార్కెట్ వరకు చేరవేయటానికి, ఇతర అనేక పనులకు ధనం అవసరం. ఈధనం అవసరమైనప్పుడు కావలసినంత రుణంగా లభించాలి. ఈ పనినే సహకార సంస్థలు సమర్థవంతంగా నిర్వహించ గల్గుతాయి అని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

వ్యాపార బ్యాంకులు కూడా రైతులకు రుణ సౌకర్యం కల్పించటంలో తోడ్పడాలని ఆయన కోరారు. రిజర్వ్ బ్యాంకు భూమి తనఖా బ్యాంకులకు ఏమైనా సహాయం చేయగలదేమో చూడాలని కూడా అన్నారు.

జీవిత భీమా వ్యాపారం జాతీయం చేయబడక పూర్వం జీవిత భీమా కంపెనీలు భూమి తనఖా బ్యాంకులకు చాలా తోడ్పడుతూ ఉండేవని, జాతీయం చేయబడిన తర్వాత అంత సహాయం లభించటం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మెహతా అధ్యక్షోపన్యాసం

అఖిలభారత ఖాదీ గ్రామీణపరిశ్రమల కమిషన్ అధ్యక్షుడుశ్రీవైకుంఠ మెహతా తమఅధ్యక్షోపన్యాసంలో భూమితనఖా బ్యాంకుల ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రతి వ్యవసాయ కుటుంబము, వ్యవసాయాభివృద్ధికి ఒక ప్రణాళిక వేసుకోవాలని ప్లానింగ్ కమిషన్ కోరుతున్నదని, అలాటప్పుడు ఆ ప్రణాళికలకు ధనం అవసరమని, అప్పుడు భూమి తనఖా బ్యాంకుల సహాయం పొందకమరో మార్గం లేదని ఆయన అన్నారు

భూసంస్కరణలు అమలు పరచటం వల్ల భూమి తనఖా బ్యాంకులు దెబ్బతింటాయి అన్నది ప్రధానమైన సమస్య అని ఆయన అన్నారు. ద్వితీయ ప్రణాళికను రూపొందించే సమయంలో ఈ సమస్య ప్లానింగ్ కమిషన్ పరిశీలనకు వచ్చింది. అందుకే భూసంస్కరణలు అమలు పరచేటప్పుడు సహకార సంఘాలు దెబ్బతినకుండా చర్యలు గైకొనాలని ప్లానింగ్ కమిషన్ తన నివేదికలో పేర్కొన్నది అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు తక్కావీ రుణాలు ఇస్తున్నందుకు భూమి తనఖా బ్యాంకులు ప్రాముఖ్యం దెబ్బతింటున్నదన్న విషయం పరిశీలనకు వచ్చి తక్కావీ రుణాలు సహకార భూమి తనఖా బ్యాంకుల ద్వారానే ఇవ్వటమునిచేసే నిర్ణయం గైకొనబడిందని ఆయన అన్నారు.

సహకార భూమి తనఖా బ్యాంకు ఉద్యమం అధికారుల సహాయాన్ని ఆశించక తనకవసరమైన సిబ్బందిని తానే వృద్ధిపరచు కోవాలని శ్రీ మెహతా సూచించారు.

ఆంధ్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరత్నం కూడా ప్రసంగించారు.

పోర్జరీ కేసులో నష్టపరిహారానికి శ్రీ శర్మన్ దావా

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదుజిల్లా కలెక్టరు, నిజాం నవాబు శ్రీ మీర్ ఉస్మాన్ అలీఖాన్, మరి ఆరుగురిపై ప్రొఫెసర్ జె. ఎన్. శర్మన్ లక్ష రూపాయలకు పౌవర్ దావా వేశారు

సిటీ ఎడిషనల్ చీఫ్ సివిల్ జడ్జి శ్రీ ఉస్మాన్ జాఫర్ మార్చి 18 వ తేదీన దావా విచారణ ప్రారంభిస్తారు.

కొంతకాలం క్రితం నిజాం ఫర్మానీ ఫోర్జరీ కేసులో ప్రొఫెసర్ శర్మన్‌కు జరిమానా, జైలు శిక్షలు విధించబడినవి. అయితే ఆయన అప్పీలు చేసుకున్న ఫలితంగా శిక్షలు కొట్టివేయబడినవి.

నిజాం ఫర్మానా ఫోర్జరీ కేసులో, ప్రతివాదుల తప్పుడు స్టేట్‌మెంట్లు, సాక్ష్యుల అబద్ధ వాఙ్మూలాలతో తనపై జరిగిన ప్రాసిక్యూషన్ వ్యవహారం వల్ల తాను మానసిక యాతనకే గాక విపరీతమైన కష్టనష్టాలకు లోనైనట్లు ప్రొఫెసర్ శర్మన్ దావా పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతి కక్షులు తనపై ద్వేషం, పగతీర్చుకునే భావంతో పై కేసు నడిపినట్లు ఆయన పేర్కొన్నారు.

"నయీమిందగీ" అనే తన వారపత్రికలో నిజాం ఫర్మానా ఫోటోస్టాట్‌ను ప్రచురించటం పై ప్రతికక్షులు విద్వేషకరమైన ప్రాసిక్యూషన్ నడిపినందువల్ల తన పత్రిక వ్యాపారం ఎత్తివేసుకోవలసి వచ్చినదనీ, తన పరువు ప్రతిష్టలు కాపాడు కొనటానికి పడరాని పాట్లు పడవలసి వచ్చినదనీ ప్రొఫెసర్ శర్మన్ పేర్కొన్నారు. పై ఫొటోస్టాట్‌నుతాను ప్రధాని శ్రీ నెహ్రూకు పంపానని, శ్రీ నెహ్రూ తిరిగి దానిని విచారణ జరిపించటంకోసం హైదరాబాదు ప్రభుత్వానికి పంపారని ఆయన తెలియ జేశారు. హైదరాబాద్ ప్రభుత్వం దానిని (ఫొటో స్టాట్‌ను) నిజాం నవాబుకు పంపినది. చాలాకాలం గడిచిన తర్వాతకూడా "నిజాం నవాబురహస్య ఫర్మానా" పై హైదరాబాదు ప్రభుత్వం ఎట్టి వివరణ చేయనందున, ఫర్మానా నిజమైనదే అయి ఉంటుందనుకుని తన పత్రికలో ప్రచురించానని ప్రొఫెసర్ శర్మన్ పేర్కొన్నారు.

హిందూ ఉద్యోగులను సర్వీస్‌నుంచి తొలగించాలని పై రహస్య ఫర్మానాలో సర్చిఖాస్ అధికారులకు ఆదేశించబడినది.

నష్ట పరిహారం చెల్లించాలని ప్రతికక్షులందరికీ నోటీసులు పంపానని, వాటిని అందుకొని కూడా వారు జవాబయినా పంపలేదనీ దరఖాస్తుదారు పేర్కొన్నారు.

1957 వ సంవత్సరం జూన్ ఆరవ తేదీ నుంచి తనకు దావావేసే హక్కు సంక్రమించినదనీ, అందువల్ల మూడవ ప్రతివాది నిజాం నవాబుపై దావా వేసే విషయంలో రాజ్యాంగ రీత్యా నిషిద్ధం ఉన్నట్టు కనిపించటంలేదనీ, నిజాం నవాబుపై దావా కూడదని మరొక రకమైన నిషిద్ధం ఉన్నట్టు కూడా తనకు తెలియదనీ, ఏదిఏమైనప్పటికీ ప్రతివాదులైన నిజాం, సి. బి. తారాపోరే వాలా, రాయ్‌బహదూర్ ద్వారకనాథ్, జనరల్ ఎల్-ఎడ్రూస్‌లలో ఎవరూ కనీసం నోటీసుకు జవాబు కూడా ఇవ్వలేదనీ ప్రొఫెసర్ శర్మన్ పేర్కొన్నారు.

కోర్టు రుసుం కట్టుకొనటానికి తగిన కారణాలులేనందున సి. పి. సి. 33 వ ఆర్డర్ ప్రకారం పౌవర్ దావా వేసుకుంటున్నానని ఆయన వివరించారు.

కుటుంబ నియంత్రణ

(1వ పేజీ తరువాయి)

మీద ఎంతో కొంత అభివృద్ధి చెందినదై ఉండాలని ఆయన అన్నారు.

ఈ సమస్యపై జరిగే ప్రచారం సామూహికంగా గాక, వ్యక్తిగతంగా జరగాలని ప్రధాని, వ్యక్తిగతంగా తీసుకొన్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. దేశంలో విద్యా స్థాయి పెరిగినప్పుడు ఫలితాలు మరింత ప్రోత్సాహకంగా ఉంటాయి. ఈ నాడు వందలాది, వేలాది మంది బాలికలు పాఠశాలలకు, కళాశాలలకు వెడుతున్నారు. మీరు మన ప్రజల అలవాట్లను మార్చటంలో చాలా తోడ్పడగలరు. ఉద్యోగరీత్యా కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో పనిచేస్తున్న కార్యకర్తలకన్న మీరు ఎక్కువ విజయాలను సాధించగలరు అని ప్రధాని అన్నారు.

ఆరంభంలో భారత కుటుంబ నియంత్రణ సంఘం తరఫున శ్రీమతి ధన్వంతరామారావు, ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీమేనన్ అతిథులను ఆహ్వానించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ భారత దేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాభివృద్ధికి తీసుకొన్న చర్యలను వివరించారు.

లండన్, ఫిబ్రవరి 14

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌కుమార్ ఘోష్ నేడు పెకింగ్ నుంచి స్వదేశానికి ప్రయాణమై వెళ్ళారు.

1961 నుంచి పాకిస్తాన్‌లో ఆహార ధాన్యాల ఎగుమతికి స్వస్తి

ప్రభుత్వ కార్యదర్శి ఆశాభావం

లాహోర్, ఫిబ్రవరి 14

1961 తర్వాత పాకిస్తాన్ ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉండదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆర్. అజీజ్ అహమద్ ఇక్కడ అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన ప్రభుత్వ పైనికాధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ అజీజ్ 1959లో పాక్ ప్రభుత్వం ఆహార ధాన్యాల దిగుమతి తన నగదు నిల్వలో సుమారు 8 కోట్ల రూపాయలు, విదేశ సహాయం నుంచి స